తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
బుధవారం
18 డిసెంబర్ 2024
పేజీలు : 08
Follow :

# బ్రాహ్మణ వెల్లంలలో వెల్నెస్ కేంద్రం

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ బ్యూరో,డిసెంబర్17,(జనంసాక్షి)** రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సొంత గ్రామమైన బ్రాహ్మణ వెల్లేములలో ఈనెల 7న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బ్రాహ్మణ వెల్లేముల బాలెన్సింగ్ రిజర్వాయర్ ను ప్రారంభించిన విషయంతెలిసిందే.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బ్రాహ్మణ వెల్లెములను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు తీసుకుంటున్న చర్యలలో భాగంగా లక్ష ఎకరాలకు సాగు నీరు అందించే తన కలల ప్రాజెక్టు బ్రాహ్మణ వెల్లంల రిజర్వాయర్ను ప్రారంభించడం జరిగింది.బ్రాహ్మణ వెల్లంల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ తో పాటు,బ్రాహ్మణ వెల్లెములను పర్యాటకంగా,అలాగే ఇతర అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు మంత్రి చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా బ్రాహ్మణ వెల్లెములలో ఒక వెల్నెస్ కేంద్రాన్ని సైతం ఏర్పాటు చేసేందుకు ఆయన కృషి చేస్తున్నారు. రాష్ట్ర మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం వెల్ నెస్ కేంద్రం ప్రతినిధులు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో కలిసి వెల్నెస్ కేంద్రం ఏర్పాటు పై చర్చించారు.బ్రాహ్మణ వెల్లెముల వద్ద నీటిపారుదల సౌకర్యం కలిగి ఉండడం,నల్గొండకు కేవలం 20 నిమిషాల ప్రయాణ వ్యవధిలో ఉండడం, హైదరాబాద్ కు దగ్గరగా ఉండడం,అంతేకాక హెలిప్యాడ్,బిటి రహదారులు కలిగి ఉండడం, ప్రాజెక్టును సందర్శించేందుకు సెలవు దినాల్లో నల్గొండ ఇతర చుట్టుపక్కల ప్రాంతాల నుండి ఎక్కువమంది సందర్శకులు వచ్చే అవకాశం ఉందని,అందువలన ఇక్కడ వెల్ నెస్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు అన్ని రకాలుగా అనుగుణంగా ఉందని,ఇందుకు అవసరమైన భూమిని ప్రభుత్వం తరపున ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ వెల్నెస్ కేంద్రం ప్రతినిధులకు తెలిపారు.బ్రాహ్మణ వెల్లెములలో వెల్నెస్ కేంద్రం ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలం, ప్రభుత్వంతో, ఒప్పందం,



నియమ,నిబంధనలు,కావలసిన సౌకర్యాలు, తదితర అంశాలపై వెల్నెస్ కేంద్రం ప్రతినిధులు రాజేందర్ జిల్లా కలెక్టర్ తో చర్చించారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,నల్గొండ ఆర్డిఓ అశోక్ రెడ్డి,ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## భక్తులు ట్రైబల్ మ్యూజియం సందర్శించేలా

## ముమ్మర ప్రచారం చేస్తున్నాం

### భద్రాచలం ఐటిడిఏ పిఓ బి రాహుల్

**భద్రాచలం, డిసెంబర్ 17, (జనంసాక్షి):**
భద్రాద్రి రామయ్యను దర్శించుకునేందుకు వచ్చే భక్తులు స్వామివారి దర్శనం చేసుకుని నేరుగా ట్రైబల్ మ్యూజియంను సందర్శించుకునే విధంగా ముమ్మరంగా ప్రచారం చేస్తున్నామని ఐటిడిఏ పి ఓ బి. రాహుల్ అన్నారు. మంగళవారం ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఆయన సందర్శించి మ్యూజియం సుందరీకరణ కోసం జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతతరం ఇండ్ల నిర్మాణం, గుడిసెలు, వారి యొక్క కల్చర్, ఆదివాసి వంటకాలు టూరిస్టులకు కనువిందు కలిగేలా చేపడుతున్న పనులు ముగింపు దశకు వచ్చాయని, ఈ మ్యూజియంను చూపరులకు ఆకర్షించే విధంగా డిజైనింగ్, మ్యూజియం ఎంట్రెన్స్ నుండి చుట్టుపక్కల మొత్తం సోలార్ లైట్లతో విద్యుత్ కాంతులు వెదజల్లేలా ఏర్పాట్లు చేస్తున్నామని, ఉదయం నుండి సాయంత్రం వరకు ఆదివాసి గిరిజనులకు సంబంధించిన వంటకాలు, పిల్లలు, పెద్దలు సరదాగా గడపడానికి ఆట స్థలాలు, బోట్ షికారు, విలువిద్య, క్రీడలకు సంబంధించిన ఏర్పాట్లు చేసి రాత్రిపూట గిరిజన సంస్కృతి సంప్రదాయాలకు సంబంధించిన కల్చరల్ ప్రోగ్రామ్స్ ఏర్పాట్లు మిగతా 11లో..



## 8 కి.మి లు రహదారి పూర్తయితే ప్రయాణం సులువు

- రేగళ్ల ,మర్కోడు మధ్య రహదారి లేక అవస్థలు
- 100 కిలోమీటర్లు చుట్టు తిరిగి రావాల్సిందే
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- పట్టించుకోవాలని మండలం వాసులు వేడుకోలు

**ఆళ్లపల్లి డిసెంబర్ 17 (జనంసాక్షి)**
8 కిలోమీటర్లు రహదారి పూర్తి అయితే రహదారి వెంట సులువు ప్రయాణం కొనసాగించవచ్చని పలువురు అంటున్నారు. వివరాల్లోకెళ్తే ....రేగళ్ల మర్కోడు గ్రామపంచాయతీ మీదుగా మమకన్ను, బట్టుపల్లి క్రాస్ రోడ్డు వరకు గతంలో రహదారి నిర్మాణం జరిగింది విధితమే. మర్కోడు గ్రామపంచాయతీ జిన్నేలగూడెం శివారులో వరకు రహదారి పూర్తయింది. కానీ అటవీ శాఖ అనుమతులు లేక ఈ ఎనిమిది కిలోమీటర్ల రహదారి పూర్తవకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మణుగూరు, ములుగు, మేడారం ,చత్తీస్గడ్, భద్రాచలం, వెళ్లడానికి తక్కువ కిలోమీటర్లతో ఈ మార్గం గుండా వెళ్లొచ్చు కానీ రహదారి పూర్తవకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రహదారి మిగతా 11లో..



## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి

**కారేపల్లి, డిసెంబర్17(జనంసాక్షి) :**
మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని దానికి ప్రభుత్వం అనేక పథకాలు అందిస్తుందని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజుమ్మిలా ఖాన్ అన్నారు. కారేపల్లిలో మహిళ శక్తి యూనిట్ ద్వారా మహిళలు లబ్ధిపొంది నిర్వహిస్తున్న వ్యాపారాలను ఆయన తనిఖీ చేశారు. కారేపల్లిలో ధనలక్ష్మి స్వీట్స్, మురళీ మెస్, వెంకటేశ్వర ఆటో మొబైల్, వర్షాబ్యూటీ పార్లర్ పరిశీలించి మహిళలతో వ్యాపారం గురించి మాట్లాడారు. మరింత అభివృద్ధి ఏమి కావాలని అడిగి తెలుసుకున్నారు. మురళీ మెస్‌లో భోజనం చేసిన కలెక్టర్ హొటల్ నిర్వాహణపై ప్రశంసించారు. మహిళ శక్తి పథకంలో ఏర్పాటు చేసిన మణి హొమ్ పుడ్స్‌ను కలెక్టర్ ప్రారంభించారు. రుణాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈసందర్భంగా గ్రామస్తులతో మాట్లాడారు. ఇంకా సమస్యలు ఉన్నాయని మహిళలను అడిగారు. ఇందిరమ్మ ఇళ్లు సర్వే జరిగిందా అని ఆరా తీశారు. విద్యుత్ పోల్స్ లేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు కలెక్టర్ విన్నవించారు. పోల్స్ వేయటానికి చర్యలు చేపట్టాలని



# శభాష్..

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కండక్టర్

## పలువురి ప్రశంసలు,అభినందనలు

దేవరకొండ ఆర్టీసీ డిపోకు చెందిన కండక్టర్ మహమ్మద్ ఆసిఫ్ ఖాన్ నిజాయితీని చాటుకున్నాడు. మంగళవారం హైదరాబాద్ నుండి దేవరకొండకు ప్రయాణిస్తున్న ప్రయాణికుడు ఆర్టీసీ బస్సులో ఫోన్ మర్చిపోయి వెళ్లిపోయాడు. ఫోన్ ను గమనించిన కండక్టర్ చందంపేట మండలం ముడదండ్ల గ్రామానికి చెందిన హనుమంతు కు డిపో అధికారుల సమక్షంలో మొబైల్ ను అందజేశాడు. ప్రయాణికులు బస్సులో మర్చిపోయిన విలువైన వస్తువులను తిరిగి జాగ్రత్తగా అందజేసిన ఆర్టీసీ కండక్టర్‌ను పలువురు అభినందించారు.

జనంసాక్షి @ దేవరకొండ



## అఖిల భారత పెన్షనర్స్ డే నిర్వాహనకు దాతల ఆర్థిక సహకారం

దేవరకొండ, డిసెంబర్ 17(జనం సాక్షి)

దేవరకొండ పట్టణంలోని సేవాసదనంనందుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేది గురువారం అఖిల భారత పెన్షనర్స్ డే ను ఘనంగా నిర్వహిస్తున్నట్లు సంఘం పి ఎస్ టి లు పేర్కొన్నారు. అఖిల భారత పెన్షనర్స్ డే నిర్వహణకు సంఘ సభ్యులు, సన్మాన గ్రహీతలు పి.వెంకన్న, జి.దామోదర్, ఎం.నారాయణ రెడ్డి, ఎం.పర్వతరెడ్డి, ఎన్.వాసుదేవమ్మ, టి , కమల, డి మోహనరావు, గంధం వసంత,బి సత్యనారాయణ తదితరులు ఆర్థికంగా సహకరిస్తునందులకు అధ్యక్షులు తాదిశెట్టి నరసింహ,కార్యదర్శి అంకం చంద్రమౌళి కృతజ్ఞతలు తెలిపారు. కోశాధికారి పంగునూరు లింగయ్య మాట్లాడుతూ పెన్షనర్స్ డే నిర్వహణకు కార్యవర్గం, కార్యవర్గం సభ్యులు, శ్రేయోభిలాషులు పాలుగోని కార్యక్రమం విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకుల పల్లి ఐజాక్,పి శాంతకుమారి,కార్యనిర్వాహాక కార్యదర్శి ఎండీ యూసుఫ్ షరీఫ్, గంధం వసంత, ప్రచార కార్యదర్శి పగిడిమర్రి సత్యమూర్తి, ఆడిటర్స్వనంబుచ్చయ్య, కేచెన్నయ్య కార్యవర్గం సభ్యులు పాలుగోన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడలకు ఉమ్మడి పి.ఏ.పల్లి మండల క్రీడాకారులు ఎంపిక

**- పల్లెటూరుల్లో మెరిసిన కబడ్డీ ఆణిముత్యాలు**

**- కళాచారి,గిరిధర్,అరవింద్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక**



పి.ఏ.పల్లి,డిసెంబర్ 17(జనంసాక్షి)

సిఎం కప్పు సందర్భంగా నల్లగొండ జిల్లాలోని మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించినటువంటి కబడ్డీ నల్గొండ జిల్లా స్థాయి క్రీడలు ముగిసాయి.ఇందులో నల్గొండ జిల్లాలో ఉన్నటువంటి దాదాపు 42 మండలాలు పాల్గొనగా చివరకు జరిగిన ఉత్కంఠ పోరులో ఉమ్మడి పి.ఏ.పల్లి మండలం మొదటి బహుమతి సాధించింది.జిల్లాస్థాయిలో మంచిగా ఆడి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను మహబూబ్ నగర్ లో జరగబోయే రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక చేసినట్టు సీఎం కప్ బోర్డ్ సభ్యులు తెలిపారు.ఉమ్మడి పి.ఏ.పల్లి మండలం నుండి బొడ్డుపల్లి కళాచారి,మదర్ గిరిధర్,చిత్రియాల అరవింద్ లు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్టు సీఎం కప్ బోర్డ్ తెలిపింది.రాష్టస్థాయి కబడ్డీ క్రీడకు ఎంపికైన క్రీడొకారులను మండల ఫిజికల్ డైరెక్టర్స్ ఇద్దయ్య ,మల్లేష్ మరియు మండల ప్రజలు అభినందించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నాంపల్లి, డిసెంబర్ 17 (జనంసాక్షి) :



మునుగోడు శాసనసభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి సహాయ సహకారాలతో ముఖ్యమంత్రి నిధి ద్వారా నాంపల్లి మండలం పరిధి లోని కేతపల్లి గ్రామానికి చెందిన పల్లేటి ముత్తయ్య కూతురు వసుమతి కి మంజూరు అయిన 60,000 రూపాయలు చెక్కును సోమవారం స్థానిక మాజీ సర్పంచ్ కోరే యాదయ్య ఆధ్వర్యంలో వారి కుటుంబకి అందజేయడం జరిగింది ఇట్టి కార్య క్రమం లో వారితోపాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన వడ్ల కొండ రమేష్ పగిళ్ల ఈదయ్య పెరికేటి జగన్ తది తరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల బోధనను సద్వినియోగం చేసుకోవాలి

**మనసుపెట్టి విద్యను అభ్యసిస్తే ఉన్నతస్థాయి**

**చందేపల్లి ప్రాథమిక పాఠశాలకు ఆర్థిక విరాళ దాత రాగిరి రితీష్**

భువనగిరి కలెక్టరేట్, డిసెంబర్ 17 ( జనంసాక్షి)

విద్యార్థులు ఉపాధ్యాయుల బోధనను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని రాగిరి రితీష్ అన్నారు. మంగళ వారం చందేపల్లి ప్రాథమిక పాఠశాలకు 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మా తండ్రి రాగిరి సంజీవ స్మారకార్థం ప్రైవేటు ఉపాధ్యాయురాలి నియామకం కోసం ఆర్థిక సహాయం అందించినట్లు ఆయన తెలిపారు. చదువుకు ఏవి ఆటంకం కావని, మనసుపెట్టి విద్యను అభ్యసిస్తే ఉన్నత స్థాయిలో ఉండవచ్చని అన్నారు. భవిష్యత్తులో ప్రాథమిక పాఠశాల అవసరాల కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీపతి నరేందర్, ఉపాధ్యాయు రాలు మదూరి విజయ, మను శ్రీ, పాఠశాల యాజమాన్య కమిటీ మాజీ చైర్మన్ బొట్ల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్



పి.ఏ.పల్లి,డిసెంబర్ 17 (జనంసాక్షి)

పి.ఏ.పల్లి మండలం అంగడిపేట స్టేజీ వద్ద క్రిస్మస్ సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కొనసాగుతుంది.నిన్న జరిగిన కాసారం-మేడారం,పొట్టివాని తండా-చెరుకుపల్లి తండా జట్లు పోటీ పడగా మేడారం,పొట్టివాని తండా జట్లు గెలుపు పొందినట్లు ఫ్రెండ్స్ యూత్ సభ్యులు తెలిపారు. ఫ్రెండ్స్ యూత్ ఆర్గనైజర్స్ కుందూరు ప్రశాంత్,గండు సంజయ్,మద్దిమడుగు సాల్మన్,నూనె వినయ్, క్రీడాకారులు, తదితరులు ఉన్నారు.

## జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన కుక్క ముడి కౌశిక్

చందంపేట జనం సాక్షి

డిసెంబర్ 17:



జమ్మూ కాశ్మీర్ లో జరగనున్న జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన కోల్ ముంతలహాడ్ మహాత్మ జ్యోతిరావు పూలే స్కూల్లో చదువుతున్న 9వ తరగతి విద్యార్థి కుక్కముడి కౌశిక్ ఎంపికయ్యారు చందంపేట మండలంలోని తెల్దేవరపల్లి గ్రామానికి చెందిన కుక్క ముడి లక్ష్మయ్య నాగమ్మ దంపతుల కుమారుడు రాష్ట్రస్థాయిలో మెదక్ జిల్లా ముసాయిపేటలో జరిగిన తొమ్మిదవ సాఫ్ట్ బాల్ జూనియర్ పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభని కనబరిచి జాతీయస్థాయిలో సెలెక్ట్ అయినందుకు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



## సీత మెమోరియల్ హైస్కూల్ లో డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం



చింతలపాలెం (జనంసాక్షి)

ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు చింతలపాలెం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ అంతిరెడ్డి గుడిమల్కాపురం గ్రామంలోని సీత మెమోరియల్ హైస్కూల్ లో సైబర్ నేరాలపైన,గంజాయి,డ్రగ్స్ మత్తుమందులపై,పోలీసు కళాభృందంతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.సబ్ ఇన్స్పెక్టర్ అంతిరెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై,గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు.ప్రతి గ్రామంలో,స్కూల్లో కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి,సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా,ఎటిఎం కార్డ్ వివరాలు, %ూ% వివరాలు ఇతరులకు తెలపవద్దు,ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూలింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు.సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.వ్యక్తిగత సమాచారం,బ్యాంకు వివరాలు,ఏటీఎం పిన్ నెంబర్లు,సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు.వ్యక్తిగత ఫోటోలను DP లుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు.ఈ కార్యక్రమం నందు సీత మెమోరియల్ హైస్కూల్ ప్రిన్సిపల్ పి.జె థామస్,పోలీస్ సిబ్బంది మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,కళాబృందం సభ్యులు గోపయ్య, గురు లింగం,క్రిష్ణ,చారి,నాగర్జున మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరాల నాగరాజు కుటుంబానికి అండగా ఉంటా

### -మాజీ జడ్పీటీసీ పెండెం శ్రీనివాస్ గౌడ్

హుజూర్ నగర్, డిసెంబర్ 17 (జనంసాక్షి):

పట్టణానికి చెందిన ఇందిరాల నాగరాజు మృతి బాధాకరమని, వారి కుటుంబానికి అండగా ఉంటానని గరిడేపల్లి మండల మాజీ జడ్పీటీసీ పెండెం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళ వారం నాగరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. గరిడేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ గా పని చేస్తున్న నాగరాజు మంచి వ్యక్తి అని, ప్రభుత్వం నుండి వారికి రావలసిన బెన్ఫిట్స్ అందించి భార్యకు ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బానోతు వెంకటేశ్వర్లు నాయక్, పి ఎ సి ఎస్ మాజీ వైస్ చైర్మన్ జయరాం నాయక్, రామిశెట్టి రాము, కుటుంబ సభ్యులు ఇందిరాల సీతారాములు, సుధాకర్, రవి, శ్రీను లు పాల్గొన్నారు.





## పాఠశాలలకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని తహసీల్దార్ కు వినతి

రామన్నపేట, డిసెంబర్ 17 (జనంసాక్షి):

మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు నాణ్యమైన, శుభ్రమైన మధ్యాహ్న భోజన బియ్యం సరఫరా చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా మరియు రామన్నపేట మండల కమిటీలు స్థానిక తహసిల్దార్ లాల్ బహదూర్ కు వినితి పత్రం అందజేశారు. పురుగులు పట్టిన బియ్యం వండి పెట్టడం వలన విద్యార్థులకు కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు అవుతాయని, ఇతర జీర్ణ వ్యవస్థకు సంబంధించిన సమస్యలు ఉత్పన్నమవుతాయని, బడికి వచ్చే పేద పిల్లలకు పౌష్టికాహారం అందితే వారు ఆరోగ్యంగా ఉండి విద్యాభ్యాసంలో ముందుంటారని సంఘ నాయకులు తహశీల్దార్ కు విజ్ఞప్తి చేశారు. సరఫరా చేసే 50 కిలోల బియ్యం బస్తాలో తక్కువ బియ్యం ఉండడం, బస్తాకు 20 రూపాయల చొప్పున హమాలీ వసూలు చేయడం, మరీ పాత, సరిగ్గా నిల్వ చేయని, పురుగులు పట్టిన బియ్యాన్ని పంపించవద్దని కోరారు. అలాగే మధ్యాహ్న భోజన కార్మికులకు సకాలంలో పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, పెరిగిన రేట్ల కనుగుణంగా యూనిట్ కాస్టు, గుడ్డు ధర చెల్లింపులు పెంచాలని డిమాండ్ చేశారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనానికి కావలసిన అన్ని రకాల సదుపాయాలు కల్పించకుండా ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికులపై ఒత్తిడి చేయడం సరికాదన్నారు. వెంటనే సంబంధిత అధికారికి తహశీల్దారు మంచి బియ్యం సరఫరా చేసేలా ఆదేశాలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అనిల్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి మంకాల కుమారస్వామి, సీనియర్ నాయకులు పల్లె మోహన్ రెడ్డి , సోమిరెడ్డి, కట్ట కృష్ణ , శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అవగాహన సదస్సులు సమావేశాలు ఏర్పాటు చేయాలి

**నియోగదారుల హక్కుల దినోత్సవంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు**

**18 నుంచి 24 వరకు జాతీయ వినియోగదారుల హక్కుల వారోత్సవాలు జరపాలి**

**వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్**

భువనగిరి కలెక్టరేట్, డిసెంబర్ 17 ( జనం సాక్షి)

వినియోగదారుల న్యాయపాలన విచారణలకు "వర్చువల్ విచారణలు, డిజిటల్ సౌలభ్యం" అనే థీమ్ ప్రచార అంశంగా డిసెంబర్ 18 నుండి 24 వరకు జాతీయ వినియోగదారుల హక్కుల వారోత్సవాలు జరపాలని వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ కోరారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. వినియోగదారుల హక్కులు, బాధ్యతలు, రక్షణ తదితర అంశాలపై పాఠశాలల్లో/ కళాశాలల్లో అవగాహన సదస్సులు, సమావేశాలను, తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ సహకారంతో,వినియోగదారుల సంఘాలు, కంజ్యూమర్స్ క్లబ్స్ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం డిసెంబరు 24 న నిర్వహించే జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం లో అధిక సంఖ్యలో ప్రజలు, వినియోగదారులు పాల్గొనాలని ఆయన కోరారు.




GOVERNMENT OF TELANGANA

Office of the Commissioner of Civil Supplies, TG, Hyderabad

CCS Ref.No.CA/2996/2024 Dated 10.12.2024

CIRCULAR

Sub: Civil Supplies Dept., – Consumer Affairs – Theme for observation of National Consumer Day-2024 "VIRTUAL HEARINGS & DIGITAL ACCESS TO CONSUMER JUSTICE" – Theme Communicated – Regarding.

Ref: D.O.No.J-10601/1/6/2024-CPU, Dated: 12.09.2024 of the Jt.Secretary to Govt. Dept., of Consumer Affairs, Krishi Bhavan New Delhi.

&&&&&

As you are all aware that the National Consumer Day is celebrated on 24th December every year and it is an opportunity to promote and protect the basic rights and responsibilities of all consumers.

In this regard, the Govt. of India has communicated the following theme on observance of National Consumer Day'2024.

English : "VIRTUAL HEARINGS & DIGITAL ACCESS TO CONSUMER JUSTICE"

Telugu : [illegible]

Urdu : [illegible]

Therefore, the Chief Rationing Officer, Hyderabad and all the Collector (CS) are requested to celebrate the event of National Consumer Day'2024 in a befitting manner on the theme.

For Commissioner of Civil Supplies

To
The Chief Rationing Officer, Hyderabad
All the Collector (CS)
All the District Civil Supply Officers for information and necessary action.

Copy to the Telangana State Consumer Disputes Redressal Commission, Hyderabad for favour of information and necessary action.

## సీఎం కప్ కబడ్డీ జిల్లా జట్టుకు ఎంపిక



గుర్రంపోడు డిసెంబర్ 17 (జనంసాక్షి) : సీఎం కప్ సీనియర్ కబడ్డీ జిల్లా జట్టుకు గుర్రంపోడు మండలంలోని పిట్టలగూడెం మైనార్టీ గురుకుల కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ మహమ్మద్ ఫారూక్, పీఈటీ శ్రీను తెలిపారు. నల్గొండలోని మేకల అభినవ్ స్టేడియంలో జరిగిన కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరిచి వహీద్, సమీర్ జిల్లా జట్టుకు ఎంపికయ్యారని తెలిపారు. విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నాగులవంచ తిరుపతి రావు



గుర్రంపోడు డిసెంబర్ 17 (జనంసాక్షి) :

బి ఆర్ యస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.ఆర్ పిలుపు మేరకు,నాగార్జున సాగర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ ఆదేశాలతో లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైల్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ,అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా గుర్రంపోడు మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్ర%శ్% ఇచ్చిన మండల అధ్యక్షులు నాగులవంచ తిరుపతి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లగచర్ల రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తి వేసి రైతులను వెంటనే విడుదల చేయాలి. లేకుంటే ప్రజా ప్రతినిధులు ఊర్లలోకి వచ్చినప్పుడు రైతులు తిరగబడే రోజులు దగ్గరలో ఉన్నాయని వచ్చే స్థానిక ఎలక్షన్లో రైతులే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు ఎంపీటీసీలు,మాజీ,ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డయాలసిస్ కేంద్రాన్ని తక్షణమే ప్రారంభించాలి

**డిప్యూటేషన్ డాక్టర్స్ కాకుండా, రెగ్యులర్ డాక్టర్స్ ను నియమించాలి**

**పిల్లల డాక్టర్ తో పాటుగా , మెరుగ్గా ప్రసూతి సేవలు కొనసాగించాలి**

**డివైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి**

మర్రిగూడ, డిసెంబర్ 17,( జనంసాక్షి)

మర్రిగూడ మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో తక్షణమే దయాలసిస్ సెంటర్ ను ప్రారంభించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో హాస్పిటల్లో సర్వే చేసి స్థానిక ఎమ్మార్వో గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి, సిఐటియు జిల్లా సహాయక కార్యదర్శి ఏర్పుల యాదయ్య గారు మాట్లాడుతూ, పేరుకు 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిగా ఉన్నది తప్పు, విధుల్లో ఉన్న డాక్టర్స్ మొత్తంగా ఆరు మంది ఉన్నారని వాళ్ళు డిప్యూటేషన్ మీద వచ్చారని తక్షణమే రెగ్యులర్ డాక్టర్స్ తో పాటుగా, కిందిస్థాయి సిబ్బందిని సరిపడా విధుల్లో చేరే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, ప్రతిరోజు 200 నుంచి 300 వరకు ఓపి పేషంట్స్ హాస్పిటల్ కు వివిధ రకాల వ్యాధులతోటి, సీజన్ వ్యాధులతోటి వస్తూ ఉంటారని, అంతేకాకుండా ఎమర్జెన్సీ వారు ల్లో కూడా 15 నుంచి 20 మంది పేషెంట్లు నిత్యం ఉంటారని వారికి మెరుగైన వైద్య సేవలు అందించడానికి తక్షణమే రెగ్యులర్ డాక్టర్స్ ను నియమించాలని కోరారు, ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు పగిళ్ల సాయి తేజ, జిల్లపల్లి శివ, ప్రజా సంఘాల నాయకులు సల్వోజు రామలింగాచారి, పగిళ్ల సాయి, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు





## మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని నిరసన

పెన్ పహాడ్ డిసెంబర్ 17 (జనంసాక్షి) :

మండల పరిధిలోని అనాజిపురం ఆదర్శ పాఠశాలలో విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులు తమ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా పీఎంటీఏ- టీఎస్ సంఘం ఇచ్చిన పిలుపుమేరకు గత నాలుగు రోజులుగా భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి చేపట్టిన నిరసనలో భాగంగా మంగళవారం పాఠశాల ఎదుట నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గుండ గాని రాజయ్య గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గుర్రాల సోమయ్యలు మాట్లాడుతూ నోషన్ సర్వీస్ వేరియేషన్ తీసివేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులను విద్యాశాఖలో విలీనం చేసి, జీరో వన్ జీరో పద్ధతిలో వేతనాలు అందించాలని, విధులు నిర్వహిస్తూ మృతి చెందిన ఉపాధ్యాయుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు కల్పించాలని గత 13 సంవత్సరాలుగా విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు ప్రమోషన్ల సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తమ సమస్యలు సానుకూలంగా పరిష్కరించే వరకు రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా నిరసనలు తెలియజేస్తూనే ఉంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు కోడి లింగయ్య, గురు చరణ్, వీరారెడ్డి ,సంపత్ కుమార్, జయంతి, శైలజ, లింగయ్య, లక్ష్మీనారాయణ, చేను వాసు, సూర్యం గౌడ్, లింగయ్య, కిరణ్ దేశ్ పాండే, కౌసూర్ అంజు, సైదులు, ప్రమోద, రమాదేవి, ఖాదర్ ఉన్నీసా తదితరులు పాల్గొన్నారు...

## వ్యవసాయ విద్యార్థులకు గ్రామీణ కృషి అనుభవం (రావే) ఎంతో ముఖ్యం



పెన్ పహాడ్ డిసెంబర్ 17 (జనం సాక్షి) :

గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం (రావే) లో భాగంగా లయోలా అకాడమీ, హైదరాబాద్ కి చెందిన బియస్సి వ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థినిలు గ్రామీణ వ్యవసాయ విధానాలు స్థితిగతులను తెలుసుకొని గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ (%ా~ా%) కార్యక్రమం ద్వారా అధ్యయనం చేసినట్లు కె.వి.కె శాస్త్రవేత్త డి ఆదర్శ్ తెలిపారు. మండలంలోని అనాజీపురం గ్రామంలో రైతు వేదికలో నిర్వహించిన గ్రామీణ అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొని పరిశీలించారు. ఈ సంద్భంగా వ్యవసాయ విద్యార్థినిలు గ్రామస్తులతో సంభాషించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి తెలుసుకొని వాటి పరిష్కార మార్గాలను గ్రామ పటం,వెన్ దయాగ్రమ్, పై చార్ట్, చిత్రాల రూపంలో ప్రదర్శించి గ్రామీణ రైతులకు అవగాహన కల్పించారు గ్రామం యొక్క వనరులను గ్రామ పటం ద్వారా చిత్రీకరించి మరియు గ్రామంలోని రైతుల వర్గీకరణ, జనాభా భౌగోళికప్రాంతం, నీటి వనరులు, వ్యవసాయ దిగుబడులు, చీడ పీడల నివారణకు ఆచరిస్తున్న యాజమాన్య పద్ధతులు మొదలగు విధానాల అంశాలపై, పై-చార్ట్ లో చిత్రీకరించి రైతులకు అవగాహనా కలిపించారు. రైతులు ఎక్కువగా ఒకే పంట పండిస్తున్నారని దాని ద్వారా భూసారం తగ్గి, పంట చీడపీడలు ఎక్కువగా పెరిగి దిగుబడులు తగ్గుతున్నాయని తెలుపుతూ పంట మార్పిడి విధానాన్ని పాటించి దిగుబడులను పొందవచ్చు అన్నారు. రైతులు ఒకే పంట కాకుండా సమగ్ర వ్యవసాయం చేస్తూ సరియైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచిదిగుబడులు పొంద వచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు హనుమయ్య, లింగయ్య, నాగేంద్ర, పూర్ణ రెడ్డి, రామయ్య, నాగి రెడ్డి, మరియమ్మ, సరిత, నాగమ్మ, కలమ్మ, వ్యవసాయ విద్యార్థినిలు మనీషా, శ్రీ విద్యా, దివ్య, దుర్గ, పూజిత, రిక్కు ఉపాధ్యాయ్ పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఇంటాక్ క్విజ్ లో కోదాడ విద్యార్థుల ప్రతిభ

కోదాడ, డిసెంబర్ 17,( జనం సాక్షి): న్యూఢిల్లీ లో ఇంటాక్ 2024 క్విజ్ జాతీయ స్థాయి తుది పోటీలు మంగళవారం జరిగాయి. దేశవ్యాప్తంగా 25 జట్లు వివిధ రాష్ట్రాల నుంచి ఫైనల్ పోటీల్లో పాల్గొన్నాయి.భారత దేశ సంస్కృతి, కళలు మరియు వారసత్వ అంశాల మీద అవగాహన కోసం పాఠశాల స్థాయి విద్యార్థులకు ఈ పోటీలను నవంబర్/ డిసెంబర్ నెలల్లో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో విజేతలను జాతీయ స్థాయి పోటీలకు ఎంపికచేస్తారు సూర్యాపేట జిల్లా కోదాడ మండలం కొమరబండకు చెందిన తేజ విద్యాలయ విద్యార్థులు నోముల సృజన్ గుప్త, ధరావత్ నితీష్ రాజ్ జట్టు నవంబర్ లో హైదరాబాద్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచారు. జాతీయ స్థాయికి ఎంపికైనారు.తెలంగాణ రాష్ట్రం నుంచి అర్హత సాధించి ఫైనల్ పోటీలో సూర్యాపేట జిల్లా కోదాడ మండలం కొమరబండ లోని తేజ విద్యాలయ చెందిన నొముల సృజన్ గుప్త , ధరావత్ నితీష్ రాజ్విద్యార్థులు అత్యున్నత ప్రతిభ చూపి తృతీయ స్థానంలో నిలిచారు. జాతీయ స్థాయి ఫైనల్స్ పోటీలు ఇంటాక్ కేంద్ర కార్యాలయంలో జరిగాయి. ప్రసిద్ధ క్విజ్ మాస్టర్ కునాల్ సావర్కర్ దృశ్య మరియు శ్రవణ మాధ్యమంలో తెర మీద భారతీయ సంస్కృతి, వారసత్వ , ఆచార సంప్రదాయాలు మీద ప్రశ్నలతో క్విజ్ ను ఆసక్తికరంగా నిర్వహించారు.జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన తేజ విద్యాలయ విద్యార్థులు నోముల సృజన్ గుప్త , ధరావత్ నితీష్ రాజ్ లకు ఇంటెక్ మెంబర్ రవీందర్ సింగ్, పూర్ణిమ దత్ లు విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి , డైరెక్టర్ సోమిరెడ్డి అభినందించారు.



## సీఎం అరాచకాల నుంచి లగచర్ల రైతులను కాపాడాలి..



భూదాన్ పోచంపల్లిలో..



దేవరకొండలో..



హుజూర్ నగర్‌లో...



భద్రాచలంలో..

## నిర్బంధాలతో పోరాటాలు ఆపలేరు..

**పంచాయతీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని చలో హైదరాబాద్ వెళ్లకుండా నిర్బంధం**

**నిర్బంధంతో ధర్నాలు పోరాటాలు ఆగవు**

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య**



మర్రిగూడ, డిసెంబర్ 17,( జనంసాక్షి) తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని చలో హైదరాబాదుకు వెళుతున్న కార్మికులను నిర్బంధించడం వల్ల ధర్నాలు పోరాటాలు ఆగవని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, గ్రామాన్ని శుభ్రం చేసి ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని మురికి కాలువలు శుభ్రం చేసి గ్రామాన్ని అందంగా ఉంచే కార్మికుల వేతనాలు పెంచాలని వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కారం కోసం ధర్నాకు వెళుతున్న కార్మికులను అరెస్టు చేయడం న్యాయం కాదని అన్నారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు కార్మికులు గత టిఆర్ఎస్ ప్రభుత్వం పై ధర్నాలు రాస్తారోకోలు చేసినప్పుడు ధర్నాల టెంటు వద్దకు వచ్చి మేము అధికారంలోకి రాగానే మీ న్యాయమైన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కార్మికులను మరచి అరెస్టు చేస్తున్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు పోలేపల్లి రాములు, సిలువేరు మహేష్ ,ఆవుల ముత్తయ్య, గ్యార యాదగిరి, ఊరుపక్క నరసింహా, ఊరుపక్క బిక్షమయ్య, యాచారం రమేష్ ఉన్నారు.



తెలంగాణ రాష్ట్ర బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ఆదేశాల మేరకు, సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య సూచనల మేరకు పెనుబల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోమంగళవారం పెనుబల్లి మండలం వి ఎం బంజర్లో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేయడం జరిగింది,



## ఘనంగా ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవాలు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం నుండి ధనుర్మాస వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి.వేకువజాము నుండే భక్తజనులు మంగళ హారతులతో స్వామివారి దేవాలయమునకు చేరుకొని స్వామివారికి మంగళ నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు ధనుర్మాస వైభవాన్ని భక్తులకు తెలిపారు.ఈ మార్గశిర మాసంలో శ్రీ వేంకటేశ్వర స్వామిని కొలిసిన వారికి తమ కోరికలు నెరవేరుతాయని తెలిపారు.స్వామివారి అమ్మవారి అలంకరణలను చూసి భక్తజనులు మురిసిపోయారు.భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో ఆండాళ్ గోష్ఠి భక్తబృందం వికాస తరంగిణి మహిళా భక్తులు, గోవింద మాల భక్త బృందం, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన వైద్య సేవలు అందించాలి



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): నాణ్యమైన వైద్య సేవలు అందించి ప్రజల నమ్మకాన్ని పొందాలని సూర్యాపేట మున్సిపాలిటీ 43వ వార్డ్ కౌన్సిలర్ నామ అరుణ అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీశ్రీనగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన కేకే హాస్పటల్ ను ఆమె ప్రారంభించి మాట్లాడారు.పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అతి తక్కువ ఫీజుతో అందించాలని సూచించారు. అత్యాధునిక వసతులతో ఏర్పాటు చేసిన హాస్పిటల్ నందు అందించే వైద్య సేవలను పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈఎన్టీ, అన్ని రకాల జనరల్ వైద్య సదుపాయాలు అందుబాటు లో ఉన్నట్లు తెలిపారు.అనంతరం హాస్పటల్ యాజమాన్యం ఆమె ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కొడిదల కార్తీక్, డాక్టర్ పవన్ రెడ్డి, డాక్టర్ షేక్ ఫయాజ్, డైరెక్టర్లు అజయ్, సమత, నాగరాజు, రాములు, వెంకటేశ్వర్లు, సుగుణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలకు స్పోర్ట్స్ కిట్ బహుకరణ..




నేరేడుచర్ల( జనంసాక్షి) లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ దిర్శించర్ల పాఠశాల లో క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి ఆధ్వర్యంలో అధ్యక్షతన పిఎంజెఎఫ్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్, మోటివేషనల్ స్పీకర్ లయన్ మదన్మోహన్ రేపాల, ఉన్నత పాఠశాలకు, ప్రాథమిక పాఠశాలకు 10 వేల రూపాయల విలువైన స్పోర్ట్స్ కిట్స్ బహుకరణ చేశారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక అభివృద్ధికి తోడ్పడతాయని విద్యార్థులు మంచి లక్ష్యాలను సాధించి ఉన్నతమైన స్థాయిలో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి,డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ బట్టు మధు,మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి, క్లబ్ ఉపాధ్యక్షులు సూర్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్, సభ్యులు కొణతం ఆదిరెడ్డి,లక్ష్మారెడ్డి, చిలకరాజు.శ్రీను, పాఠశాల ఉపాధ్యాయి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురవేయాలి..

చింతపల్లి డిసెంబర్ 17(జనం సాక్షి)
స్థానిక ఎన్నికల్లో చింతపల్లిలో కాషాయ జెండా ఎగరడం ఖాయం చెనమోని రాములు అన్నారు.. చింతపల్లి మండల కేంద్రంలోనీ 33,34 బూతు కమిటీలు మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ అధ్యక్షతన నియమించడం జరిగింది బూత్ అధ్యక్షులుగా పాలకుల రాజు, మొగిలమోని మల్లేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేనమోని రాములు మాట్లాడుతూ వచ్చే సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలకు ఎప్పుడు వచ్చినా చింతపల్లి గ్రామంలోని కార్యకర్తలు,నాయకులు సంసిద్ధులై ఉండాలని పిలుపునిచ్చారు చింతపల్లి గ్రామంలో గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ చెందిన వారి పరిపాలన అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీకి చెందిన వారి పరిపాలన చూశారు గత పది సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వం నిధులతోనే గ్రామపంచాయతీలు నడుస్తున్న విషయం ప్రజలందరికీ తెలుసు కనుక ఈసారి గ్రామస్తులంతా బిజెపికి అవకాశం ఇయ్యాలని గ్రామంలో నిర్ణయించుకున్న విషయం కోడైకుస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో కుకుడపు రామకృష్ణ ,వెన్నం శేఖర్, మహమ్మద్ జాంగిర్ ,కుంభం శ్రీనివాస్ రెడ్డి, బొడ్డు మహేష్, కుందేళ్ళ శ్రీశైలం, గజ్జె అభినవ్ ,గంగల వెంకటయ్య , జక్కుల రమేష్ ,రాపర్తి సతీష్,గడ్డి సైదులు, శివర్ల నగేష్ యాదవ్,, మొగిలమోని రవి యాదవ్, గడ్డి మహేందర్ ,,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి




సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని జిల్లా యువజన క్రీడల అధికారి జి.రామచందర్ రావు అన్నారు. సీఎం కప్ 2024 జిల్లా స్థాయి పోటీలలో భాగంగా రెండో రోజు క్రీడలను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మంగళవారం ప్రారంభించారు.జిల్లా స్థాయిలో ఈ నెల 16 నుండి 21 వరకు క్రీడలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కబడ్డీ, బాస్కెట్ బాల్ గవర్నమెంట్ జూనియర్ కళాశాల మైదానంలో, బ్యాట్మెంటన్ పోటీలను ఎస్వీ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కబడ్డీ పోటీలకు బాయ్స్ అండ్ గర్ల్స్ 56 టీములు, బాస్కెట్ బాల్, షటిల్ కొరకు 102 మంది క్రీడాకారులు, మొత్తంగా 675 మంది క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్జీఎఫ్ సెక్రటరీ అజీమ్ బాబా, పిడిల సంఘ అధ్యక్షులు మల్లేష్, సెక్రటరీ శ్రీనివాస్, టీజీపీఈటిల సంఘ అధ్యక్షులు రామ్మోహన చారి, సెక్రటరీ సీతారామరెడ్డి, బాస్కెట్ బాల్ జిల్లా అసోసియేషన్ సెక్రటరీ ఫారుక్, పీడీలు, పీఈటీలు, క్రీడాకారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికుల అరెస్టును ఖండించిన సిపిఎం నాయకులు

చిట్యాల డిసెంబర్ 17(జనంసాక్షి)
గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లే కార్మిక సంఘం నాయకులను అక్రమంగా పోలీసులు అరెస్టు చేయడాన్ని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ తీవ్రంగా ఖండించారు.చిట్యాల మండల కేంద్రంలో మంగళవారం నాడు తెల్లవారు జామున నగేష్ తో పాటు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ (సిఐటీయు) నాయకులను అక్రమంగా పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు.గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మంచినీటి శుద్ధీకరణ యంత్రాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు వినతి



రామన్నపేట, డిసెంబర్ 17 (జనంసాక్షి):
రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో మంచినీటి సౌకర్యం కల్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కు సామాజిక కార్యకర్తలు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ హాస్పిటల్ కి వచ్చిన రోగులకు మంచినీటి సౌకర్యం లేక బయట డబ్బులు వెచ్చించి ఒక లీటరుకు 20 రూపాయలు పెట్టి కొనుక్కొని వస్తున్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన సందర్భంగా ఇక్కడి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కలెక్టర్ వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి తక్షణమే వాటర్ సౌకర్యం కల్పించాలని, ఈ విషయంపై మిషన్ భగీరథ డి తో మాట్లాడి ఏర్పాటు చేయాలని హాస్పిటల్ సూపరిడెంట్ కు ఆదేశించారు. వినతి పత్రం అందించినవారు సామాజిక కార్యకర్తలు నోముల యాదగిరి, డాక్టర్ కురుమెటి నవీన్ కుమార్, మెడి రాజు, ఎర్ర నరేష్ తదితరులు ఉన్నారు.

## మహిళలకు 'ఆర్టీసీ' బహుమతులు. ఆర్టీసీ ప్రయాణం సురక్షితం, ఉత్తమం

దేవరకొండ,డిసెంబర్17
(జనం సాక్షి): దేవరకొండ ఆర్టీసీ బస్ స్టేషన్ లో డీలక్స్ బస్సుల్లో ప్రయాణించిన మహిళా ప్రయాణికులను లక్కీ డ్రా ద్వారా ముగ్గురిని ఎంపిక చేసి బహుమతులు అందజేస్తున్నట్లు



డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు మంగళవారం తెలిపారు. ప్రథమ బహుమతి కే. సుజాత (హైదరాబాద్ ), ద్వితీయ బహుమతి ఎం డి షకీలా (నల్గొండ ), తృతీయ బహుమతి ఎస్ మల్లమ్మ (పి ఏ పల్లి )లను డ్రా ద్వారా ఎంపిక చేసి బహుమతులు అందజేశారు.దేవరకొండ డిపో ఆధ్వర్యంలో నడుస్తున్న డీలక్స్ బస్సుల్లో ప్రయాణించిన మహిళా ప్రయాణికులకు ప్రతి 15 రోజులకు ఒకసారి బస్సులో ఏర్పాటు చేసిన గిఫ్ట్ బాక్స్ లను ఓపెన్ చేసి విజేతలను ఎంపిక చేసి బహుమతులను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. విజేత మహిళా ప్రయాణికులకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. మహిళా ప్రయాణికులు డీలక్స్ బస్సులో ప్రయాణించి బహుమతులు గెలుపొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సైదులు పాల్గొన్నారు.



## రైతులు ఫోన్ పే సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### పిఎసిఎస్ చైర్మన్

చిట్యాల డిసెంబర్ 17(జనంసాక్షి)
రైతుల సౌకర్యార్థం ఫోన్ పే సేవలను అందుబాటులోకి తీసుకువస్తునట్లు వెలిమినేడు పీఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి తెలిపారు.ఆర్థిక లావాదేవీల నిమిత్తము గత కొన్ని సంవత్సరాలుగా కేవలం నగదు చెల్లింపుల ప్రక్రియ మాత్రమే కొనసాగడం వలన సొసైటీ రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో వుంచుకొని నేటి నుంచి ఫోన్ పే సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి,డైరెక్టర్ లు పిశాటి భీష్మారెడ్డి(పిఎసిఎస్ మాజీ చైర్మన్),గడ్డం సత్తిరెడ్డి, టేకుల కవితా అంజిరెడ్డి,ఏదుళ్ల అజిత్ రెడ్డి,మామిడి శ్రీరాములు,బోయపల్లి స్వామి,మేడి అచ్చమ్మ,మురాల గోపయ్య, గంగాపురం భాస్కర్,సీఈఓ బొంతల రాజి రెడ్డి,రైతులు పాల్గొన్నారు.

## ఐ సి ఎం ర్ రీసెర్చ్ అవార్డ్స్‌లో కిమ్స్ విద్యార్థుల ప్రతిభ




నార్కట్ పల్లి డిసెంబర్ 17 (జనం సాక్షి)
ఐ సి ఎం ర్ రీసెర్చ్ అవార్డ్స్ లో నార్కట్ పల్లి కామినేని డెంటల్ కాలేజీ విద్యార్థులు ప్రతిభ చాటారు. 2024 సంవత్సరంలో ప్రచురించిన అవార్డు గ్రహీతల్లో ఆరుగురు కామినేని డెంటల్ కాలేజీ విద్యార్థులు విజేతలుగా నిలిచారాని ప్రిన్సిపాల్ డాక్టర్ మహేష్ తెలిపారు. ఫస్ట్ ఇయర్ విద్యార్థులు వామిక,విష్ణు ప్రియ, హసిత మిస్ షైనీ రమ్య, సెకండ్ ఇయర్ విద్యార్థి రోహిణి ప్రొపోజ్ చేసిన రీసెర్చ్ టాపిక్ ను ఐ సి మ్ ర్ వారు గుర్తించి రీసెర్చ్ గ్రాంట్ ను ఇవ్వటానికి తుది నిర్ణయం ను వారి ఆఫీషియల్ వెబ్సైటు లో ప్రచురించారు. ఈ విధమైన అవార్డు చాలా అరుదైనది గా పేర్కొని ఇందుకు అన్ని విధాలా కృషి చేసిన విధార్థులకు వారి రీసెర్చ్ గైడ్స్ కు ప్రతేక అభినందనలు తెలిపారు.రాష్ట్రంలో ఇదే మొదటి సారి ఆరు ప్రాజెక్ట్స్ ఒకే కాలేజీ కి రావడం వెనుక మానేజ్మెంట్ ప్రోత్సహం, ఫాకల్టీ కృషి అంకితభావం ఉన్నాయని విద్యార్థులు తమ హర్షం వ్యక్తం చేసారు.

## బీజేపీ బూత్ కమిటీ అధ్యక్షుల ఎన్నిక



చిట్యాల డిసెంబర్ 17(జనంసాక్షి)
చిట్యాల మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా బూత్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో 98,99వ బూతు అధ్యక్షులుగా పాలకూరి వెంకటేశం, కందాటి చంద్రారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి మాస శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ బిజెపి ప్రతి కార్యకర్త కలిసికట్టుగా బూత్ స్థాయిలో పని చేసి పార్టీని బలోపేతం చేసి స్థానిక సంస్థ ఎన్నికలలో గెలుపొందాలని తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది బిజెపి ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చికిలంమెట్ల అశోక్ మండల నాయకులు బానుక ఉదయ్, పన్నాల మోహన్ రెడ్డి,దోనూరు హనుమంత రెడ్డి,తోర్పునూరు మల్లేష్,ముప్పా వెంకటరెడ్డి,సూడి ధర్మేందర్ రెడ్డి,పన్నాల జాన్ రెడ్డి, కాలేటి రాము తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన త్రివేణి విద్యార్థిని

ఖమ్మం, (జనం సాక్షి):

ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో జరుగుతున్న సీఎం కప్ ఎస్ జి టి కరాటే పోటీ లో ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలకు చెందిన ఎన్ సంధ్య మొదటి బహుమతి గెలుచుకుంది. రాష్ట్రస్థాయిలో జరగబోయే పోటీలకు సంధ్య ఎంపికైంది. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, త్రివేణి కృష్ణవేణి విద్యా సంస్థల అధినేత యార్లగడ్డ వేంకటేశ్వర రావు, పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్ పి రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న ముస్తఫా లు గెలుపొందిన విద్యార్థినిని అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## హామీలు వెంటనే అమలుచేయాలి - సీపీఎం డిమాండ్



బూర్గంపహాడ్ డిసెంబర్ 17 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- తెలంగాణ ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ ఎన్నికలలో ఇచ్చిన హామీ వెంటనే అమలుచేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సారపాక పార్టీ కార్యాలయంలో పాపినేని సరోజిని అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు తప్ప బస్సులను పెంచలేదని దీంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారని, జుట్టు జుట్టు పట్టుకుని కొట్టుకునే పరిస్థితులు ప్రభుత్వం తీసుకువచ్చింద న్నారు. ప్రతి మహిళకు ఇస్తానన్న రూ.2500 అమలుకాలేదని, ఉపాధి కార్మికులకు రూ.12వేలు, తులం బంగారం కౌలు రైతులకు రూ.12 వేలు అమలుకాలేదని, రూ.2లక్షల రుణమాఫీ పూర్తిచేయలేదని మండిపడ్డారు. పిండర్లు.. వికలాంగులకు రూ.8వేలు, వితంతువులు, వృద్ధులకు రూ.4వేలు హామీ ఏమైందని, నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, ఇలా ప్రతి హామీని వెంటనే ప్రభుత్వం అమలు చేయకపోతే సీపీఎం ఆధ్వర్యంలో దశలవారీ పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, మండల కమిటీసభ్యులు బయ్యా రాము, పాండవుల రామనాథం, ఎస్ కె అబిదా, గుంటక కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తారా లేదా ? కాటేబోయిన లింగరాజు యాదవ్

చింతలపాలెం (జనంసాక్షి)



తెలంగాణ రాష్ట్రంలో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు పదవీకాలం ముగిసి దాదాపుగా ఒక సంవత్సరకాలం కావొస్తున్న ఇప్పటివరకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక పోవడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావడం లేదు, గ్రామాలలో పాలకులు లేక గ్రామాల అభివృద్ధి కుంటుపడుతోంది కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రామపంచాయతీలకు నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ గ్రామంలో సర్పంచులు లేక నిధులు రావడం లేదు. అదేవిధంగా గ్రామానికి రావలసిన నిధులు సర్పంచ్ లేకుండా ఆరు నెలల లోపు అయితే మాత్రమే కేంద్ర ప్రభుత్వం నుండి గ్రామానికి నిధులు వస్తాయి,అదేవిధంగా ఆరు నెలలు దాటిన తర్వాత ఎటువంటి నిధులు రావడానికి ఆస్కారం లేదు.కాబట్టి ఇటీవల కాలంలో బీసీ కులగణన చేపట్టిన తెలంగాణ ప్రభుత్వం వెంటనే బీసీ రిజర్వేషన్లు పెంచి బీసీలకు అత్యధిక సంఖ్యలో సీట్లను కేటాయించి వెంటనే స్థానిక సంస్థల ఎలక్షన్ నోటిఫికేషన్ విడుదల చేయాలి,అలా కాకుండా అధికార పార్టీ నాయకులు వారికి నచ్చిన విధంగా రిజర్వేషన్లు మార్పు చేయాలని కాలయాపన చేస్తూ సమయాన్ని వృధా చేయొద్దని కోరుతున్నాము,అలా వీలు కాని పక్షంలో వెంటనే పాత రిజర్వేషన్లు అమలు చేసి స్థానిక సంస్థల ఎలక్షన్ నోటిఫికేషన్ విడుదల చేయాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు కాటేబోయిన లింగరాజు యాదవ్ చెప్పారు.




## ఓటరునమోదు అవగాహన..

బూర్గంపహాడ్ డిసెంబర్ 17 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం లోని అన్ని గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలమేరకు మంగళవారం బూత్రెవల్ అధికారులతో స్పెషల్ సమ్మరీ ఓటర్ల నమోదు, సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటరు అవగాహన నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటరు అవగాహనలో భాగంగా ఐకేపీ మహిళలతో రంగోలి పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన మహిళలకు ఎంపీడీవో జమలారెడ్డి బహుమతులు పంపిణీ చేశారు. గ్రామాల్లో ప్రజలందరికీ స్పెషల్ సమ్మరీ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సునీల్ శర్మ, ఏపీఎం, ఏపీవో విజయలక్ష్మి, టైపిస్ట్ మాధవి, యూడీసీ రఘుకుమార్, ఐకేపీ సీసీలు అరుణ, తులసీ, లీలావతి, నిర్మల, రాంబాబు, పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, కంప్యూటర్ ఆపరేటర్లు సునీత, చంద్రిక, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నిర్బంధ,నియంత పాలన ప్రజా వ్యతిరేక పాలనను అంతమొందిస్తాం..

### లగచర్ల గిరిజన రైతుల నిర్బంధానికి వ్యతిరేకంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించిన బీఆర్ఎస్ శ్రేణులు

చింతలపాలెం (జనంసాక్షి)

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు,జిల్లా మాజీ మంత్రివర్యులు సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి మరియు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హుజూర్నగర్ నియోజకవర్గం సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి పిలుపు మేరకు,ఈరోజు చింతలపాలెం మండలం, దొండపాడు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ అలివి గాని హామీలతో మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పరిపాలన అందిస్తుంది,అన్ని వర్గాల ప్రజలను నిండా ముంచింది. అని అన్నారు.లగచర్ల గిరిజన, దళిత రైతుల పై అక్రమంగా కేసులు పెట్టి, రైతన్నలకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరిని నిరసిస్తున్నామని తెలిపారు.హిరియానాయక్ అనే రైతుని గుండెపోటు వచ్చినా కూడా బేడీలు వేసి హాస్పిటల్ కి తీసుకెళ్లడం దారుణం అని అన్నారు.రైతన్నల పై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చింతలపాలెం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మధిర సత్యనారాయణ రెడ్డి,దొండపాడు బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పోతంశెట్టి శ్రీనివాసరావు,మాజీ ఎంపీపీ కొత్తమది వెంకటరెడ్డి,మాజీ ఎంపిటిసి నన్నేపంగు సత్యం,రామాలయ చైర్మన్ రేలా వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ రామాలయ చైర్మన్ ఎర్రఢ్ల అంకిరెడ్డి,మండల నాయకులు తోట శేషు, అమరారపు బాబు,డాక్టర్ మోహన్ రావు,బానోతు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గరిడేపల్లి లో అందుబాటులోకి 108 సర్వీసు

గరిడేపల్లి,డిసెంబర్ 17 (జనం సాక్షి) :

గరిడేపల్లి మండలానికి రాష్ట్ర ప్రభుత్వం 108 వాహనాన్ని కేటాయించింది. రాష్ట్రంలో అన్ని జిల్లాలలోని మండల కేంద్రాలకు అవసరమైన చోట 108 కొత్త వాహనాలను కేటాయించింది. దీనిలో భాగంగా మండల కేంద్రమైన గరిడేపల్లికి 108 నూతన వాహనం అందుబాటులోకి వచ్చింది.దీంతో మండలంలోని ప్రజలకు ఈ వాహనం ఎంతో ప్రయోజనం చేకూరు తుంది. ఈ 108 వాహనంలో పైలెట్ తో పాటు హెల్త్ టెక్నీషియన్ ఉంటారు. హెల్త్ టెక్నీషియన్ ద్వారా ప్రమాద బారిన బడిన వ్యక్తికి ప్రాథమిక చికిత్స అందించే అవకాశం ఉంటుంది. 108 వాహనంలో పైలట్ గా నేలపట్ల రవి హెల్త్ టెక్నీషియన్ గా ఎం సరిత పనిచేస్తున్నారు. గతంలో మన ప్రాంతంలో ఏదైన ప్రమాదం జరిగిన సమయంలో నేరేడుచర్ల హుజూర్నగర్ నుంచి 108 వాహనం వచ్చేది. ఇప్పుడు మన మండలానికి ప్రత్యేకంగా 108 నూతన వాహనాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తేవడంతో ప్రమాదం బారిన పడిన వ్యక్తులకు మరింత సేవలు అందించే అవకాశం కలిగింది. మండలానికి ప్రత్యేకంగా 108 వాహనాన్ని కేటాయించడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




## ప్రశాంతంగా పీసా గ్రామసభలు..



బూర్గంపహాడ్ డిసెంబర్ 17 (జనంసాక్షి)

భద్రాది కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, కృష్ణసాగర్, మోరంపల్లి బంజర్, సోంపల్లి పంచాయతీల్లో మంగళవారం పీసా గ్రామసభలు ప్రశాంతంగా జరిగాయి. సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్తీక్ అధ్యక్షతన పీసా గ్రామసభలు నిర్వహించారు. సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ ప్యాకేజీ వన్ కాలువ నిర్మాణంగురించి పీసా చట్టం సెక్షన్-4. భూసేకరణ చట్టం సెక్షన్ 41 ఎల్ఏ యాక్ట్ 2013 ప్రకారం పీసా గ్రామసభలు నిర్వహించి పీసా కమిటీ అనుమతికై గ్రామసభలు నిర్వహించి సంబంధిత వ్యక్తుల నుంచి పిల్ల కాలువలు తీసి సాగునీరు అందించే క్రమంలో కాలువలకు భూసేకరణ చేసి ప్రభుత్వం నుంచి వచ్చిన నష్టపరిహారం అందించడం జరుగుతుందన్నారు. రైతుల భూమి నష్టం విలువ అంచనా పరిహారం అందించడమేకాకుండా అడ్డువచ్చిన బోర్లు, చెట్లకు సపరేటు ప్యాకేజీ చెల్లించడం జరుగుతుందన్నారు. పలువురు రైతులు మాట్లాడుతూ ఎకరం, అరెకరం భూములు ఉన్నా రైతుల భూముల నుంచి మధ్యలో రెండు భాగాలు చేస్తూ పంట కాలువ తీస్తే తమకు తీవ్ర నష్టం జరుగుతుందని, ఆ పొలానికి మొత్తం నష్టం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. తమ విలువైన భూములకు ఎక్కువ మొత్తం పరిహారం అందించేలా అధికారులు కృషిచేయాలన్నారు. ఈ పీసా గ్రామసభల్లో ఏడుకు శ్యాంబాయి, ఆర నర్సింహారావు, సర్వేయర్ సంజీవ్, నాలుగు పంచాయతీల సెక్రటరీలు బాలయ్య, భవానీ, నాగిరెడ్డి, వెంకటేష్ రైతులు పాల్గొన్నారు.

# బృహత్తర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

**దమ్మలపాటి వెంకటేశ్వరరావు**

**ఇల్లందు మున్సిపల్ చైర్మన్**

**ఆఫీస్ చుట్టూ కాదు మీ ఇంటి వద్దకే ఇంటి నెంబర్ ఇచ్చేందుకు వస్తున్న మున్సిపల్ అధికారులు**

**అర్హులుగా ఉండి ఇంటి నెంబర్ లేని వారికి కొత్త ఇంటి నెంబర్ ఇచ్చే కార్యక్రమం ప్రారంభం**

ఇల్లందు డిసెంబర్ 18 (జనంసాక్షి):

ఇల్లందు ప్రతి ఒక్కరికి ఇంటి నెంబర్ ఇచ్చేందుకు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సూచన మేరకు ఇల్లందు మున్సిపల్ పాలకవర్గం ప్రత్యేక కార్యచరణ చేపట్టింది. అందులో భాగంగానే మొదటగా 12 ,13 వార్డులలో అర్హులుగా ఉండి ఇంటి నెంబర్ లేనివారికి వెంటనే నెంబర్ ఇచ్చేందుకు %=ఌ=% కాలనీలోని ట్యాంకు కింద ప్రత్యేక క్యాంపు ఏర్పాటు ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమాన్ని ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు కమిషనర్ సిహెచ్ .శ్రీకాంత్ ప్రారంభించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో అర్హులైన ప్రతి ఇంటికి ఇంటి నెంబర్ ఇచ్చేందుకు ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అర్హులై ఇంటి నెంబర్ లేని వారు తమ తమ డాక్యుమెంట్స్ అన్నీ తమ దగ్గర పెట్టుకొని మీ వార్డులో క్యాంపు ఏర్పాటు చేసినప్పుడు ఇంటి నెంబర్ కోసం అప్లై చేసిన వెంటనే ఇంటి నెంబరు కేటాయిస్తామని తెలిపారు.





బృహత్తర కార్యక్రమాన్ని ఇల్లందు పట్టణ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోగలరు అని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కటకంచి పద్మ జిల్లా కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సిలివేరి సత్యనారాయణ, కడకంచి వీరస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దినేని హరినాథ్ బాబు, రఘువరపు రాకేష్, జాన్సన్,12,13 వార్డుల వార్డు కమిటీ మెంబర్లు ఇల్లందు మున్సిపాలిటీ ఆర్ ఐ శ్రీనివాస్, అధికారులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## డయాలసిస్ కేంద్ర్రాన్ని ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓ కి వినతి

జూలూరుపాడు డిసెంబర్ 17 జనంసాక్షి

మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా ఏర్పాటు చేసి అందులో డయాలసిస్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్ కు భారతీయ గోర్ బంజారా పోరాట సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్, బహుజన సమాజ్ పార్టీ జూలూరుపాడు మండల అధ్యక్షులు తంబర్ల నరసరావు లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న మారుమూల గ్రామాలైన బేతాళ్ళపాడు, గురువాగతండా, అనంతరం, పడమటి నరసాపురం, తోపాటుగా మిగతా గ్రామాలలో కూడా డయాలసిస్ పేషెంట్లు ఉన్నారని వారు డయాలసిస్ చేయించుకునేందుకు జిల్లా కేంద్రమైన కొత్తగూడెం వెళ్లాల్సి వెళ్లాల్సి వస్తుందని, అక్కడికి వెళితే బెడ్లు కొరతతో సరైన సాయి మా ఆయనకి వైద్యం అందట్లేదన్నారు. దీంతో అనేకమంది ప్రాణాల కోల్పోవాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో తక్షణమే కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఏర్పాటు చేయడంతో పాటు అందులోనే డయాలసిస్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని వారు డిఎంహెచ్వో ని కోరారు.



## తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

**తెలంగాణ ఉద్యమకారుల జేఏసి రాష్ట్ర చైర్మన్ యాదగిరి**

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):

ఎంతో మంది ఉద్యమకారుల త్యాగాలు బలిదానాలతో సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్లు పాలించిన కేసీఆర్ తెలంగాణ ఉద్యమకారులను విస్మరించారని అందుకే ఉద్యమకారులమంతా ఏకమై కేసీఆర్ ను గద్దె దింపామని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని బ్రహ్మండ్లపల్లి ఫంక్షనహాల్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 12వందల మంది అమరులు బలిదానాలు చేసుకుంటే ఎవరి సమస్యలు పరిష్కారం కాలేదన్నారు.తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా కోడి సైదులు యాదవ్, ప్రధాన కార్యదర్శిగా ఎస్.కె.బారీఖాన్, ఉపాధ్యక్షులుగా ఎస్.కె.సయ్యద్, సారగండ్ల వెంకటమ్మ, మామిడిశెట్ట అంజమ్మ, కార్యదర్శి జలగం మధుకర్, అధికార ప్రతినిధిగా పులిగుజ్జు రామచంద్రు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కె.గోపి, మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా పిడమర్తి లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎస్.కె. యూసుఫ్ షరీఫ్, ఉపాధ్యక్షు లుగా తండు దేవిక, ఆవుల అంజయ్య, అధికార ప్రతినిధిగా మామిడి శోభన్ బాబు, లక్కపాక కృష్ణ, కార్యదర్శిగా మేడబోయిన గంగయ్యను ఎన్నుకున్నారు. తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షులు కోడి సైదులు యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ ప్రధాన కార్యదర్శి ప్రఫుల్ రామిరెడ్డి, వైస్ చైర్మన్ బత్తుల సోమయ్య, మంచాల వెంకటస్వామి, ఖమ్మంజిల్లా అధ్యక్షులు మాదాసు శ్రీనివాసరావు, చంద్రన్న ప్రసాద్, కారింగుల వెంకన్న, బొమ్మిడి లక్ష్మినారాయణ, కోతి మాదవి, కుసుమ సిద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అధ్యాపకుల విద్యా బోధనతో విద్యార్థులు పరీక్షలకు సంసిద్ధం కావాలి

**ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సులోచన రాణి**



టేకులపల్లి, డిసెంబర్ 17 (జనంసాక్షి):

అధ్యాపకులు విద్యా బోధన చేసిన విషయాలను తెలుసుకొని ఇష్టంతో కష్టపడి చదువుతూ పరీక్షలకు సంసిద్ధం కావాలని టేకులపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సులోచన రాణి సూచించారు. మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రులతో(పేరెంట్ టీచర్ మీటింగ్) ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కళాశాలలో చదివే విద్యార్థినీ,విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై తమ పిల్లల ప్రగతి నివేదికను వారు ఎలా చదువుతున్న వివరాలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి మండలంలో ఉన్న మన కళాశాల గత సంవత్సరం రాష్ట్రస్థాయిలో మంచి ఫలితాలను సాధించిందని, అదేవిధంగా ఈ సంవత్సరకూడా విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని, రాబోయే పరీక్షలలో విద్యార్థులకు 90 రోజుల ప్రణాళిక సిద్ధం చేసి ఇచ్చామని, దానిని అనుసరిం చి విద్యార్థులు రోజు కళాశాలకువచ్చి అధ్యాపకులు చెప్పే విషయాలను తెలుసుకొని పరీక్షలకు సంసిద్ధం కావాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ సహాయసహకారాలు అందించి విద్యార్థులను ప్రోత్సహించాలని కళాశాలలో మంచి అనుభవం ఉన్న అధ్యాపక బృందం ఉన్నదని కళాశాల సైన్సు ల్యాబ్సౌకర్యం,గ్రంథాలయం, తరగతి గదులు విద్యార్థులకు ఉన్నాయని, తల్లిదండ్రులు కొత్తగా పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులను మన కళాశాలలో ప్రవేశం పొందేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలోఅధ్యాపకులు బసవమ్మ,సత్యవతి, ముంతాజ్ ఆలీ, శంకర్రావు, వేణుగోపాల్, వరలక్ష్మి, శ్రీనివాసరావు, ప్రమోద్ కుమార్, నాగేశ్వరరావు, కళాశాల సిబ్బంది పుల్లారావు, రమేష్, సాంబయ్య, విద్యార్థులు, పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టు చేసిన గ్రామపం చాయతీ కార్మికులను వెంటనే విడుదల చేయాలి-టియుసిఐ డిమాండ్

**టియుసిఐ జిల్లాకార్య దర్శి - షేక్ యాకుబ్ షావలి డిమాండ్**



ఇల్లందు డిసెంబర్ 18 (జనంసాక్షి):

రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు సక్రమంగా జీతాలు ఇవ్వకపోవడం వారి ఉద్యోగాలకు గ్యారెంటీ లేకపోవటం దీన్ని నిరసిస్తూ ఈనెల 17న జేఏసీ ఆధ్వర్యంలో చలో ఇందిరాపార్క్ పిలుపునిచ్చారు, ఒకవైపు పర్మిషన్ ఇచ్చి 16వ తారీకు రాత్రి నుంచి గ్రామపంచాయతీ నాయకులు ఇండ్లకు వెళ్లి బలవంతంగా పోలీస్ స్టేషన్లకు తీసుకెళ్లి బైండోవర్లు చేయడానికి వ్యతిరేకంగా, సోమవారం,టియుసిఐ ఇల్లందు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ సెంటర్లో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు, ఈ సందర్భంగా టీయుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి రవిని ఖమ్మం జిల్లా అధ్యక్షుడు అప్పారావును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వై గోపాల్ రావు కల్లూరు టీ పాలెం తదితర మండలాలకు చెందిన 40 మంది గ్రామపంచాయతీ కార్మికులను అక్రమంగా అరెస్టులు చేయడం సిగ్గుచేటు అన్నారు. రేవంత్ సర్కార్ గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోగా కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఉద్యమిస్తుంటే అక్రమ అరెస్టులు చేయడం పచ్చి కార్మిక వ్యతిరేకమన్నారు. ప్రజాపాలన, ప్రజాస్వామ్యం అని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులపట్ల అత్యంత దుర్మార్గంగా వ్యవహరించడం సరైనది కాదన్నారు. తక్షణమే గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని లేనియెడల రానున్న రోజుల్లో గ్రామపంచాయతీ కార్మికులతో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తాం అని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న, టియుసిఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు. కోశాధికారి శేషయ్య, హమాలీ యూనియన్ అధ్యక్షులు గట్టు ఎలేందర్, అనబత్తుల నరేష్, ఈసాల వెంకన్న, చంద్రమౌళి బాలు పాండు తదితరులు పాల్గొన్నారు.

# రామయ్యకు రూ.2.50 లక్షల విలువైన స్వర్ణ హారం వితరణ

భద్రాచలం, డిసెంబర్ 17 (జనం సాక్షి):

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి మంగళవారం గుంటూరుకు చెందిన పదర్తి బ్రదర్స్ 35 గ్రాముల బంగారు హారాన్ని విరాళంగా అందజేశారు. ఈ స్వర్ణ హారాన్ని తయారు చేసేందుకు రూ. 2.50లక్షలు వెచ్చించినట్లు దాతలు తెలిపారు.ముందుగా అంతరాలయంలో స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉన్న ఉపాలయాలను సందర్శించారు. తర్వాత మొక్కులో భాగంగా ఆలయ అధికారులకు హారాన్ని అందజేశారు.



### మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**◆ఖమ్మం రూరల్ మండలంలో 54 మంది లబ్ధిదారులకు రూ. 15,89,500 విలువ చేసే చెక్కుల పంపిణీ**

**◆తిరుమలాయపాలెం మండలంలో 35మంది లబ్ధిదారులకు రూ. 13,43,000 విలువ చేసే చెక్కుల పంపిణీ**

**◆చెక్కులను అందచేసిన క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణ కుమారి**



ఖమ్మం, (జనంసాక్షి) : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివా సరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ చెక్కులను మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణ కుమారి లబ్దిదారులకు అందించారు. ఖమ్మం రూరల్ మండలంలో 54 మంది లబ్ధిదారులకు రూ. 15,89,500 విలువ చేసే చెక్కులను, తిరుమలాయపాలెం మండలం లో 35మంది లబ్ధిదారులకు రూ. 13,43,000 చెక్కులను పంపిణీ చేశారు. మొత్తంగా 89మంది లబ్ధిదారులకు రూ. 29,32,500 విలువ చేసే చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి, తిరుమలాయపాలెం మాజీ ఎంపీపీ మంగీలాల్ , ఒకటవ డివిజన్ కార్పొరేటర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడేది ఏఐటీయూసీ నే

**◆జిల్లా అధ్యక్షులు కంచర్ల జములయ్య**

**◆హమాలీ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి**



జూలూరుపాడు డిసెంబర్ 17 జనంసాక్షి కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడేది ఏఐటీయూసీ నేనని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కంచర్ల జమలయ్య పేర్కొన్నారు. మంగళవారం ఏఐటీయూసీ బృందం జూలూరుపాడు మండల కేంద్రంలోని ఉప మార్కెట్ యార్డ్ ను సందర్శించారు. ఈ సందర్భంగా జములయ్య మాట్లాడుతూ జూలూరుపాడు ఉప మార్కెట్ యార్డులో కనీస సౌకర్యాలు లేక హమాలీలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. ఈ ఉపమార్కెట్ నుంచి వచ్చే ఆదాయం ఖమ్మం జిల్లాకు వెళుతున్న నేపథ్యంలో,హమాలీలకు సౌకర్యాలు కల్పించడంలో మార్కెట్ యంత్రాంగం వైఫల్యం చెందిందని ఆయన ఆరోపించారు. కార్మికులకు సమగ్ర చట్టం ప్రకారం ఏ కార్మికుడికైనా ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగితే 10 లక్షలు వరకు ఎక్స్రేషియా చెల్లించాలని, కార్మికులకు సంవత్సరానికి రెండు జతల బట్టలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డ్ కోసం జిల్లా మంత్రులు స్థానిక శాసనసభ్యులు చొరవ చూపి తక్షణమే మార్కెట్ యార్డ్ ను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి జక్కుల రాములు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి %ంN% నాగుల్ మీరా, ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు, %ంN% చాంద్ పాషా, గార్లపాటి శివకృష్ణ,ఏఐటీయూసీ నాయకులు పత్తిపాటి మహేష్, పత్తి మార్కెట్ మేస్త్రిలు, పోతురాజు బోదయ్య, మంద నరసింహారావు, పప్పుల జాన్, పండు, గతం బాబురావు, మందా లక్ష్మీనారాయణ, ఇల్లంగి సుందర్రావు, నరసింహారావు, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు..

# పి.డి.ఎస్.యు. నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి




**ఖమ్మం టౌన్,డిసెంబర్ 17(జనంసాక్షి):** విద్యరంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో "చలో అసెంబ్లీ ముట్టడి" కార్యక్రమానికి వెళ్లి తెలంగాణ అసెంబ్లీ వద్ద శాంతియుతంగా ఆందోళన నిర్వహిస్తున్న పి.డి.ఎస్. యు రాష్ట్ర నాయకులను, విద్యార్థులను హైదరాబాద్ పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని పి.డి.ఎస్.యు. ఎస్ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కాలేజీ అధ్యక్షులు వినయ్, సహాయ కార్యదర్శి సాదిక్ లు కోరారు. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాల గేటు ముందు హైదరాబాదులో పి.డి.ఎస్.యు విద్యార్థి సంఘ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వినయ్, సాదిక్ లు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరినందుకు రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థి సంఘ నాయకుల అక్రమ అరెస్టులకు పాల్పడటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు రోజుల నుండి పి.డి.ఎస్.యు. విద్యార్థి సంఘ నాయకు లను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమంగా పోలీస్ స్టేషన్లలో నిర్బంధిస్తు, అప్రజా స్వామికంగా, నిరంకుశంగా వ్యవహరిస్తున్న దని ఆగ్రహం వ్యక్తం చేశారు.పోలీసులు అరెస్టు చేసిన పి.డి.ఎస్.యు. రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్, ఖమ్మం జిల్లా కార్యదర్శి వెంకటేష్, ఉపాధ్యక్షులు బి. నరసింహా రావు, సహాయ కార్యదర్శి కాంపాటి పృథ్వి, జిల్లా నాయకులు యశ్వంత్, ప్రసాద్ తో పాటు అరెస్టు చేసిన మరో 100 మందిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్య క్రమంలో పి.డి.ఎస్.యు. అన్వేష్ ,శ్రీను, అశోక్, నరేష్, గణేష్, అనిల్, లక్ష్మణ్, ప్రసాద్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

### సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ డిమాండ్



జూలూరుపాడు డిసెంబర్ 17 జనంసాక్షి ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ ఉమర్ డిమాండ్ చేశారు. మంగళవారం జూలూరుపాడు మండల కేంద్రంలో వల్లోజీ రమేష్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అమర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వాటిని అమలు పరచడంలో విఫలం చెందిందని ఆయన ఆరోపించారు. 6 గ్యారంటీలో భాగంగా పేద ప్రజలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళు ్ళ కట్టించి ఇస్తామని ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని, దివ్యాంగులకు, వృద్ధులకు, ఒంటరి మహిళ లకు పెంచి ఇస్తామన్న పెన్షన్ను తక్షణమే అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూ రైతులను మభ్యపెడుతుం దని ఆయన ఆరోపించారు. సంవత్సర కాలంలోనే ప్రభుత్వంపై ప్రజలలో అభద్రతాభావం ఏర్పడిందని, ప్రజల్లో వ్యతిరేకత రాకముందే ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలను ఈ ప్రభుత్వం కూడా కొన సాగిస్తే ప్రజలు చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం ప్రజలు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే రానున్న పంచాయతీ ఎన్నికల్లోనే ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కల్తి నరసింహారావు, జాటోత్ నరసింహ, బత్తుల గోపి, జావాది నరసింహారావు, కే నరసింహారావు, కల్తీ సురేష్, ఏనుగు సీతయ్య, తెల్లంవెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ జెండర్లకు ప్రభుత్వ పథకాలన్నీ వర్తింప చేయాలి

**- శివశక్తి దండు సారయ్య(సారిక)**

**సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు..**



ఇల్లందు డిసెంబర్17 (జనంసాక్షి): ఇల్లందు ట్రాన్స్ జెండర్లకు సమాజంలో గుర్తింపు ఇచ్చేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ట్రాన్స్ జెండర్ల జీవితాల్లో వెలుగు నింపనుందని ప్రభుత్వం ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండాలను ఎంపిక చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ట్రాన్స్ జెండర్ ల తరపున ఇల్లందు పట్టణం లోని 13 వ వార్డుకు చెందిన శివశక్తి దండు సారయ్య(సారిక) ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో గల ట్రాన్స్ జెండర్లకు ఎలాంటి జీవనోపాధి లేకపోవడమే కాకుండా ఉండేందుకు కనీస నివాస గృహం కూడా లేదని వీరి పట్ల ప్రభుత్వము దయదలచి వీరికి కూడా సమాజంలో మంచి గుర్తింపు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ట్రాన్స్ జెండర్ల కు రేషన్ కార్డు మంజూరు చేసి తద్వారా వారు నివసించేందుకు పక్కా గృహాలు నిర్మించాలన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో వీరికి ప్రత్యేక సముచిత స్థానం కల్పించి వారికంటూ సమాజంలో ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి ని కోరారు. సమాజంలో వివిధ శాఖలలో ట్రాన్స్ జెండర్ లకు వారి అర్హతను బట్టి ఉద్యోగ ఉపాధి కల్పిస్తే వారి జీవితాలలో వెలుగులు నింపిన వారు అవుతారని చెప్పారు. ట్రాన్స్ జెండర్ లకు సమాజంలో గుర్తింపు తీసుకువచ్చేందుకు తీసుకున్న నిర్ణయం ను హర్షిస్తూ రాష్ట్రంలోని ట్రాన్స్ జెండర్ లందరూ సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వివిధ రాష్ట్రాలలో ట్రాన్స్ జెండర్లకు మంచి గుర్తింపు ఇస్తూ శాఖలలో ఉపాధి కల్పించడం జరిగింది అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ట్రాన్స్ జెండర్ లను పట్టించుకున్న దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ట్రాన్స్ జెండర్ లకు తగు న్యాయం జరుగుతుందని ఆశ భావం వ్యక్తం చేశారు. ట్రాన్స్ జెండర్ లకు పెన్షన్ కూడా మంజూరు చేయాలని వేడుకున్నారు. కార్యక్రమంలో ట్రాన్స్ జెండర్లు స్వరూప,అఖిల,రాధిక,హన్సిక,సహస్ర తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత



**కల్లూరు డిసెంబర్ 17 (జనంసాక్షి)** ,కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల అనుచరిస్తున్న విధానాలకు నిరసనగా లగచర్ల రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, జైళ్ళలో నిర్బంధించిన వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యఆదేశానుసారం కల్లూరు మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం వినతిపత్రం అందించారు.. ఈకార్యక్రమంలో.మాజీ జెడ్పీటీసీలు.కట్టా అజయ్ కుమార్, డా,, లక్కినేని రఘు, మేకల కృష్ణ, బిఆర్ఎస్ నాయకులు పెద్దబోయిన మల్లేశ్వరరావు, బొల్లం వెంకటేశ్వరరావు షేక్ కమ్లి, పుసులూరి శ్రీనివాసరావు, నున్నా వెంకటయ్య, కొరకొప్పు ప్రసాద్, కుక్కా అంజారావు , కువ్వారపు విజయరావు, అజ్మీర జమలయ్య, బానోత్ కృష్ణ , బుర్రి నరసింహారావు, బొక్కా వేంకటేశ్వర్లు, సిహెచ్.కిరణ్, దార్ల నరసింహారావు, ఇర్ఫాన్, ప్రసాద్ , వెంకట నరసింహారావు, , జానపాటి రామారావు, జానీ తదితరులు పాల్గొన్నారు.



## లగచెర్ల రైతులకు సంఘీభావం తెలిపిన పాలేరు బి ఆర్ ఎస్

**పాలేరు డిసెంబర్ 17 (జనంసాక్షి)** లాగచెర్ల రైతులకు బేడీలు వేసి జైలుకు పంపిన రైతుకు గుండెపోటు. తో. మరణించిన. విర్యానాయక్ మృతికి నిరసనగా రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు. మేరకు.పాలేరు.మాజీ. శాసనసభ్యులు కంధాల ఉపేందర్ రెడ్డి.. మరియు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు తాతమదు. ఆదేశా లతో రూరల్మండలం తల్లంపాడు. గ్రామములో రైతులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రూరల్. మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు బెల్లం వేణుమాట్లాడుతూలాగచేర్ల. లోయితనాల్. ఫ్యాక్టరీ వల్ల బూములకు ఆపదవున్న దనితమ పంటలు దెబ్బ తింటాయి అని. మేమంతా. సన్న. చిన్న. కారు. రైతులను అంతా ఎస్సి. ఎస్టి.బిసి వర్గాలకు చెందిన. మనబతుంచెరువు. కోసం వ్యవసాయం. చేస్తున్నామని మా బూములు ఫ్యాక్టరీ కి ఇయ్యమని చెప్పి నందుకు రైతుల. మీద.దాడి చేసి జైలుకు పంపిమరణానికి. కారణమైన. రెవంతరెడ్డి ప్రభుత్వానికి నిరసన తెలుపు తున్న మన్నరు. కొడంగల్ మాజీ. శాసనసభ్యులు పట్నం. నరేందర్రెడ్డి ని అక్రమ అరెస్టును ఖండిస్తున్నామన్నారు ఈ నిరసన పత్రాన్ని బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి సమర్పిస్తున్న మన్నారు. ఈ.కార్యక్రమంలో బి ఆర్ ఎస్ తిర్మాలాయ పాలెం మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న.నేలకొండపల్లి మండలం అధ్యక్షుడు వున్నం బ్రమ్మయ్య.. కూసుమంచి మండలం అధ్యక్షుడు వేముల. వీరయ్య.. వరప్రసాద్ ఇంటూరు శేఖర్.మంచా నాయక్ తదితరులు. పాల్గొన్నారు.

## రామయ్య అన్నదాన పథకానికి రూ.2 లక్షలు వితరణ



భద్రాచలం, డిసెంబర్ 17, (జనం సాక్షి): భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత అన్నదాన పథకానికి మంగళవారం ఇరువురు భక్తులు రూ.1లక్ష చొప్పున రూ.2 లక్షలు వితరణగా అందజేశారు. విశాఖపట్నం కు చెందిన ఏవీకే జగదీష్ కుమార్, శాంతి శ్రీ దంపతులు స్వామివారి అన్నదాన నిమిత్తం. రూ. 1 లక్ష విరాళంగా అందించగా, విశాఖపట్నంలోని నరసింహ నగర్ కు చెందిన మరో భక్తురాలు దమయంతి స్వామివారి అన్నదాన నిమిత్తం. రూ.1 లక్ష వితరణగా అందించారు. దాతలను ఆలయ అధికారులు శాలువాలతో సత్కరించి, స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

## కొత్త వ్యక్తులు వస్తే వెంటనే పోలీస్ కు సమాచారం అందించాలి

◆ వలస ఆదివాసి ప్రజల అభివృద్ధికి పోలీస్ శాఖ అండగా ఉంటుంది

◆ అడవిరామవరం గ్రామానికి సందర్శించినఎస్పీ రోహిత్ రాజ్



**ఆళ్లపల్లి డిసెంబర్ 17 (జనంసాక్షి)** మంగళవారం మండల పరిధిలోని అడవిరామవరం గ్రామాన్ని సందర్శించారు. సుమారు అడవి బాటన కొండ ,కోనల మధ్యన మండల కేంద్రానికి 18 కిలోమీటర్ల దూరంలో ఈ గ్రామం ఉంది. ఆ గ్రామానికి చేరుకొని వారి జీవనశైలిని, వారి స్థితిగతులను పరిశీలించారు. అనంతరం ఎస్పీ ఆదేశాల మేరకు ఇల్లందు డిఎస్పి చంద్రబాన్ సూచనలతో, గుండాల పోలీసుల ఆధ్వర్యంలో ఆ గ్రామంలో ఉచితం మీద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. చతిస్గడ్ రాష్ట్రం నుండి వలస వచ్చి కొన్నేళ్లుగా నివాసం ఉంటున్న ఆదివాసులకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు. గ్రామంలోని వైద్య బృందంతో శిబిరాన్ని ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. పరిశీల ప్రాంతాల్లో పరిశీలించామని అన్నారు. గ్రామ ప్రజలకు ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ ,గుండాల పోలీస్ వారు సహకారంతో దుప్పట్లు సోలార్ లైట్లు నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. యువత పిల్లలు చదువుకొని ఉద్యోగాలు సాధించి మెరుగైన జీవితాన్ని గడపాలని తెలిపారు. కొత్త వ్యక్తులు వస్తే వెంటనే పోలీస్ కు సమాచారం అందించాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు పలుపడే నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహకారం అందించొద్దని సూచించారు. 120 మంది గ్రామ ప్రజలతో విందులో అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్ టి సాయి ,ఇల్లందు డిఎస్పి చంద్రబాన్, గుండాల సీఐ రవీందర్, టేకులపల్లి సిఐ సురేష్ ,ఎస్సైలు రాజమౌళి, రతీష్ ,శ్రీకాంత్, వైద్యరాలు సంఘమిత్ర, సుధీర్ ,పాషా తదితరులు పాల్గొన్నారు.

## లగచర్ల రైతులను బేషరతుగా విడుదల చేయాలి..

• ఆక్రమ కేసులకు బయపడే ప్రసక్తి లేదు

• పాలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ నేతల ఉద్ఘాటన

• అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత



ఖమ్మం రూరల్, డిసెంబర్ 17 (జనంసాక్షి): చేసిన తప్పుకు పాశ్చత్య పడి తక్షణం లగచర్ల బాదిత రైతులను జైలు నుంచి విడుదల చేయించే భాద్యత ప్రభుత్వం తీసుకోవాలని పాలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని తల్లంపాడు గ్రామంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతా మధుసుధన్, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్రెడ్డి ఆదేశాలకు అనుగూణంగా నిరసన కార్యక్రమం జరిగింది. ఈ నిరసన కార్యక్రమానికి పాలేరు నియోజకవర్గం పరిదిలోని తిరుమయలాయ పాలెం, నేలకొండపల్లి, కూసుమంచి మండలాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, బాషబోయిన వీరన్న, ఉన్నం బ్రహ్మయ్య, వేముల వీరయ్య హాజరయ్యారు. వీరితో పాటు ఆయా గ్రామాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరంచి కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు వ్యతిరేఖ విధానాల పట్ల నినాదాలు చేశారు. గ్రామ కూడలిలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆనంతరం భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి లగచర్ల రైతులను విడిపించాలని కోరుతు వినతిపత్రాలు అందజేశారు. సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్ ని లగచర్లకు చెందిన గిరిజన రైతులు భూమలను బలవంతంగా లాక్కొని ఫార్మా కంపెనీకి కట్టబెట్టాలని చూడటం జరిగిందన్నారు. బడా నేలతకు కట్టబెట్టాలనే ప్రయత్నంలో రైతులపై అక్రమ కేసులు పెట్టి జైల్లో వేయడం హేయమైన చర్య అన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు కాంగ్రేస్ సర్కార్ రైతు వ్యతిరేఖ విధానాలను అవలభిస్తుందన్నారు. రైతుల కోసం పోరాడే నాయకులపై అక్రమ కేసులు పెట్టి జైల్లో వేయాలని కుట్రలు చేయడం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు అంటేనే కేసులకు ఏనాడు బయపడే వారు కాదని, రైతుల కోసం, ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ డైరక్టర్ ఇంటూరి శేఖర్, మాజీ జెడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్, ఎదులాపురం సొసైటీ చైర్మన్ జర్పుల లక్ష్మణ్ నాయక్, ముత్యం కృష్ణా రావు, గూడా సంజీవ రెడ్డి, వైస్ ఎంపీపీ దర్గయ్య, మట్టా వెంకటేశ్వరావు, సతీష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లకు ఆధ్యుడు డిఎస్ నకారా

**పెన్షనర్ల సంఘం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు**



భద్రాచలం, డిసెంబర్ 17 (జనం సాక్షి): పెన్షన్లకు అధ్యుడు డిఎస్ నకారాన్ని. ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం పెన్షనర్ల కార్యాలయంలో పెన్షనర్ల డే ను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈనాడు విశ్రాంత ఉద్యోగులు పెన్షన్ పొందటానికి కారకుడు అయినా డీఎస్ నకారా అని, డిఎస్ నకారా పెన్షన్ దారుల కోసం చేసిన న్యాయపోరాటం ఆయనకు విశేష మైన గుర్తింపు తీసుకువచ్చిందని, వారి పోరాట ఫలితంగానే ఈనాడు పెన్షనర్లు పెన్షన్ పొందుతూన్నారని అన్నారు.ఈ రోజు నకారా వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడు పెన్షనర్లకు సాధించి పెట్టిన రాజ్యాంగబద్ధమైన పెన్షన్ హక్కులను కాపాడుకోవటమే మనం ఆయనకు ఇచ్చేటువంటి ఘన నివాళి అని అన్నారు.అనంతరం గంజి బాబు, గండేపల్లి సీతారత్నంను పూలదండలతో, శాలువలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్. కోశాధికారి డి కృష్ణమూర్తి .సహాయ కోశాధికారి .నాళం సత్యనారాయణ. సుబ్బయ్య చౌదరి. ఎస్ రాజబాబు. టి శివ ప్రసాద్. వి రంగయ్య. విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, రాంబ్రహ్మాచారి. కృష్ణ. రాంబాబు, అధిక సంఖ్యలో పెన్షనర్లు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

- సమగ్ర శిక్షా ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలి
- టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్



టేకులపల్లి,డిసెంబర్ 17 (జనం సాక్షి): సమగ్ర శిక్షా ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోతు హరిలాల్ నాయక్ డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షా ఉద్యోగులు గత 8 రోజులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ వద్ద గల ధర్నా చౌక్ లో చేస్తున్న సమ్మెకు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ మద్దతును,సంఘీభావాన్ని మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ, సమగ్ర శిక్ష అభియా న్ ఉద్యోగులు 8 రోజులుగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించుటలో భాగంగా చర్చలకు పిలవకుండా తాత్సారం చేయ దం సరైనది కాదని,రాష్ట్ర ముఖ్యమంత్రి వారిని చర్చలకు పిలిచి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, కేజీబీవీలో చదువుతున్న పేద విద్యార్థినీలకు విద్యాపరంగా నష్టం జరగకుండా కేజీబీవీ సిబ్బంది సమస్యలను పరిష్కరించి సిబ్బంది విధులకు హాజరై నాణ్యమైన విద్య అందిం చేటట్లు చూడాలని,సమగ్ర శిక్షా అభియాన్ లో చాలా సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉద్యోగుల యొక్క సర్వీసును రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు వెంటనే క్రమబద్ధీకరించి మాట నిలుపుకోవాలని,ఈలోగా వారికి మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలని,వారి యొక్క ప్రధాన డిమాండ్లన్నింటినీ పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షా ఉద్యోగులు వారి యొక్క పూర్తి సమయాన్ని ఉద్యోగ విధులకే కేటాయిస్తూ,రాష్ట్ర ప్రభుత్వానికి సహకరి స్తూ,రాష్ట్ర విద్యాశాఖ పథకాలు సజావుగా అమలు కావడంలో సహకరిస్తున్న,నే కజీబీవీలో పనిచేస్తున్న ఉపాధ్యాయునిలు ఆ పాఠశాలల్లోని విద్యార్థినీలకు నాణ్యమైన విద్యనందిస్తూ 24 గంటలు పనిచేస్తు న్నారని,రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ నాణ్యమైన విద్యను అందించడంలో,పాఠశాల విద్యా బలోపేతంలో తమ వంతు పాత్రను పోషిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేసి, సమాన పనికి సమాన వేతనం, మినిమం టైం స్కేల్ ఇవ్వాలని,వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని,అన్ని రకాల సెలవులు వర్తింపజేయా లని,హెల్త్ కార్డులు జారీ చేయాలని వారు ప్రభుత్వా న్ని కోరారు. ఈ సమ్మెకు శిబిరంలో టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి బి.రమేష్, ఎస్.ఎస్.ఏ కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మోహన్ భూక్య,ప్రధాన కార్యదర్శి చందు భట్టు,వర్కింగ్ ప్రెసిడెంట్ పి. సిద్దు,ముఖ్య సలహాదారు వనమా సురేష్,ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామ సమస్యలపై పర్యటించిన కోరం సురేందర్

టేకులపల్లి, డిసెంబర్ 17 (జనం సాక్షి): కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సోదరుడు జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ గ్రామాలను పర్యటిస్తున్నారు.ఈ మేరకు మంగళవారం టేకులపల్లి పంచాయతీ బొడ్రాయి సెంటర్ పరిధిలో సందర్శించారు.గ్రామ ప్రజలను,కాంగ్రెస్ కార్యకర్తలను కలిసి అభివృద్ధి కావలసి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు మంచినీటి సరఫరాను,రహదారులను పరిశీలించారు. మిగిలిపోయిన రోడ్లు, ఇతర సమస్యలు పరిశీలించి ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకువెళ్లి నిధులు కేటాయించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు త్వరలో ఇల్లు మంజూరు చేయిస్తా మని వారు హామీ ఇవ్వటంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ పర్యటనలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మూడ్ పవన్ చౌహాన్, మాజీ సర్పంచ్ ఇస్లావత్ రెడ్యానాయక్, భూక్య చందర్ సింగ్, సర్దార్,మూడ్ గణేష్ చౌహాన్,పరిశక హనుమంతు, నాగరాజు,శేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 3వార్డులో గడపగడపకు ఇందిరమ్మ ఇండ్ల సర్వే..



ఇల్లందు డిసెంబర్ 18 (జనంసాక్షి): 3 వార్డు లో గడపగడపకు ఇందిరమ్మ ఇండ్ల సర్వే ఇల్లందు నేడు: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం మంగళవారం ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డులో ముమ్మరంగా సాగుతుంది ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశానుసారం మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు వార్డు కౌన్సిలర్ కొక్కు నాగేశ్వరరావు సూచనల మేరకు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో పాటు కాంగ్రెస్ నాయకులు ముమ్మరంగా ఇంటింటికీ వెళ్లి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నారు ప్రతి అర్హులకు ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం పక్కాగా మంజూరు చేస్తుందని తెలిపారు ప్రజలు ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదంటూ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రజలకు సూచనలు చేస్తున్నారు ప్రతి గడపగడపకు సర్వే చేయడం జరుగుతుందని వార్డు ఆఫీసర్ శ్రీలత పేర్కొన్నారుఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వత్స వెంకటేశ్వర్లు కొడారి రాజేందర్ యాదవ్ బొందిలి విజయ కవిత. నాయకులు ,నయీమ్ దాసు పింగళి నరేష్ గుండంపల్లి సతీష్ జగన్నాథం మోతుకూరి ప్రకాష్,. శ్వేతా యాదవ్ తదితరులు సర్వేలో పాల్గొన్నారు.

# వైద్య శిబిరం ఏర్పాటు..

**కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తాం**

**డిప్యూటీ డీఎంహెచ్ఓ సుకృత**



జూలూరుపాడు డిసెంబర్ 17జనంసాక్షి
మండల పరిధిలోని అనంతరం గ్రామంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులు రోజురోజుకీ పెరిగిపోతుండటంతో గ్రామంలో ప్రజలు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో వైద్యశాఖ అధికారులు మంగళవారం గ్రామపంచాయతీ ఆవరణలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్య సిబ్బంది గ్రామస్తుల రక్త నమూనాలను సేకరించారు. ఈ వైద్య శిబిరాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సుకృత సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిడ్నీ వ్యాధి వయసుతో సంబంధం లేకుండా చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా లేకుండా వస్తుందని ఆమె తెలిపారు. పుట్టుకతో కూడా చిన్న పిల్లలకు కిడ్నీ వ్యాధి వచ్చే అవకాశాలు లేకపోలేదన్నారు. మరి కొన్ని కిడ్నీ వ్యాధులు మనం తీసుకునే ఆహార పదార్థాలు, మన జీవనశైలి, త్రాగే నీరు వాటి వల్ల కూడా కిడ్నీ వ్యాధి వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. మనం తాగే నీటిలో ఫ్లోరైడ్ శాతం అధికంగా ఉంటే కిడ్నీ వ్యాధి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆమె తెలిపారు.గ్రామీణ వైద్యులు స్థాయికి మించి వైద్యం అందించొద్దని ఆమె హెచ్చరించారు. అదేవిధంగా అనంతరం గ్రామంపై ప్రత్యేక దృష్టి సారించామని ఒక వైద్య బృందాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వైద్య బృందం వారం రోజులపాటు ప్రతిరోజు ఇంటింటికి తిరిగి గ్రామస్తుల రక్త నమూనాలను సేకరించి వాటిని ల్యాబ్ కు పంపిస్తారన్నారు. రక్త పరీక్షలు నిర్వహించిన అనంతరం ఎవరికైనా కిడ్నీ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయితే వారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తామని, అదేవిధంగా వ్యాధి తీవ్రతను బట్టి డయాలసిస్ సేవలు కూడా అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ స్వాతి బిందు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కరుణాకర్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి తులసీరామ్, స్థానిక పిహెచ్సి డాక్టర్ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్, వైద్య సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ హాస్పిటల్‌లను బలోపేతం చేయాలి

- ప్రైవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న దోపిడీని అరికట్టాలి
- పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్, పిఓడబ్ల్యు రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ

**టేకులపల్లి, డిసెంబర్ 17 (జనంసాక్షి):** పి ఓ డబ్ల్యు, పి వై ఎల్ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం టేకులపల్లి మండలం సులానగర్ లో ప్రభుత్వ ఆసుపత్రుని బలోపేతం చేయాలని,ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రుల దోపిడిని అరికట్టాలని తదితర డిమాండ్లతో కూడిన పోస్టర్లను ఆవిష్కరణ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ అజయ్, తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి చంద్ర అరుణ, పి ఓ డబ్ల్యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు యదలపల్లి సావిత్రి లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటు వంటి ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాలని,ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రిలలో సరిపోను మందులు సరఫరా చేయాలని, ప్రైవేట్ కార్పొరేట్ హాస్పటల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, అనవసరమైన ఆపరేషన్లు, అనవసరమైన టెస్టులను ప్రభుత్వం నియంత్రించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపట్టామని వారన్నారు. ప్రజా ఆరోగ్యం పేరుతో అధికారంలోకి వచ్చిన పాలకులు పేద,మధ్య తరగతి ప్రజలు వైద్యం అందక ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేయడంలో విఫలం అవుతున్నారని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షులు దారావత్ దేవా, జిల్లా సహాయ కార్యదర్శి పూనేం మంగయ్య, ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు జిల్లా నాయకురాలు కోరం ముత్తక్క తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదిక



చింతకాని, డిసెంబర్ 17(జనం సాక్షి) చింతకాని మండల కేంద్రం రైతు వేదిక నందు మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా మొక్కజొన్నలో కత్తెర పురుగు మరియు వరి వెదజల్లే పద్ధతిలో మెలకువలు, మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణ కొరకు మందులు కొట్టే సమయంలో వేప గింజల కాషాయం కూడా కలుపుకొని కొట్టడం ద్వారా కత్తెర పురుగు గుడ్లు దీని ద్వారా నశించడం జరుగుతుంది అని , వెదజల్లే పద్ధతిలో ముఖ్యంగా కలుపు నివారణ అతిముఖ్యమైనది వరి వెదజలిన వెంటనే మరియు 20 రోజుల తర్వాత కలుపు నివారించినట్లయితే అధిక దిగుబడులు పొందవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మానస, వ్యవసాయ విస్తరణ అధికారులు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## అయ్యప్పల అన్నదానానికి వితరణ చేసిన ఇమ్మడి

## నేడు కారేపల్లి అయ్యప్పల ఇరుముడి

కారేపల్లి, డిసెంబర్17(జనంసాక్షి) :
కారేపల్లిలోని గంగమ్మతల్లిఆలయం అయ్యప్ప పీఠంలో బుధవారం నిర్వహిస్తున్న అన్నదానానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు 2క్వింటాళ్ల బియ్యం, 25 కేజీల కందిపప్పును వితరణ చేశారు. బుధవారం అయ్యప్పల ఇరుముడి సందర్భంగా అయ్యప్పస్వాములు మహాఅన్నదానంను ఏర్పాటు చేశారు. దానికి తన వంతుగా సాయం చేస్తున్నట్లు ఇమ్మడి తిరుపతిరావు తెలిపారు. వీటిని గురుస్వాములు పాలిక సారయ్య కు అందజేశారు. దీక్షలు ముగించుకోని అయ్యప్ప దర్శనానికి శబరి యాత్రకు వెళ్తున్న స్వాముల యాత్ర ఫలవంతం కావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో తొగరు శ్రీను, గురుస్వాములు పాల్గొన్నారు.

# శబరి ప్రయాణమైన భీక్యాతండా అయ్యప్పలు



కారేపల్లి, డిసెంబర్17(జనంసాక్షి) :
కారేపల్లి మండలం భీక్యాతండాలో అయ్యప్పస్వామి మాలధారుల ఇరుముడి కార్యక్రమంను మంగళవారం ఘనంగా నిర్వహించారు. గురుస్వామి భూక్య రాజేష్ ఆధ్వర్యంలో శ్రీ గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో 16మంది అయ్యప్ప భక్తులు ఇరుముడిని కట్టించుకోని శబరి ప్రయాణమైనారు. ఈసంధర్భంగా గ్రామంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అజ్మీర వీరన్న, భూక్య శంకర్, వాంకుడోత్ నంద్యా, అజ్మీరా నాగేష్, వాంకుడొత్ వినయ్, అజ్మీర హీరాలాల్, స్వాములు వాంకుడొత్ చందర్, భూక్య రాంకి, వాంకుడోత్ కిరణ్, మోహన్, హరి, పాల్తియా శ్రీను, బాణోత్ మంగిలాల్ , పాల్తియా లక్మన్, బానోత్ భద్రుసింగ్, సురేందర్, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులు ట్రైబల్ మ్యూజియం సందర్శించేలా

## ముమ్మర ప్రచారం చేస్తున్నాం

**భద్రాచలం ఐటిడిఏ పిఓ బి రాహుల్**

చేస్తున్నామని అన్నారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు కనుమరుగు కాకుండా నేటితరం గిరిజన యువతరానికి తెలియజేయడం కోసం, ఆదివాసి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ఖండాంతరాలకు వ్యాపించడానికి ఈ మ్యూజియం నెలకొల్పడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, ఎఫ్డిసి ఉదయ్ కుమార్, ఏసీఎంఓ రమణయ్య, ఐటిసి జీఎం చంగల్ రావు, జేడీఎం హరికృష్ణ, జిపి ఈఓ శ్రీనివాసరావు, ట్రైబల్ మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.





## బంద్రుగొండలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

పాల్వంచ, డిసెంబర్ 17 (జనంసాక్షి) :
పాల్వంచ మండల పరిధిలోని బంద్రుగొండ గ్రామంలో పాల్వంచ ఆర్ ఆర్ నేత్రాలయం ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బంద్రుగొండ యూత్ కమిటీ వారు పూర్తిగా సహకరించి వైద్య శిబిరాన్ని విజయవంతం చేశారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన ఈ ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరానికి బంద్రుగొండ గ్రామంలో కంటి సమస్యలు ఉన్న వారందరూ వచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కంటే సీతారామయ్య, కంటే భద్రయ్య (తమ్మయ్య), యూత్ కమిటీ సభ్యులు నేత్రాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెండో పంటకు అనుమతి లేదు

**- ఐబీ డీఈ బానోత్ వెంకట్‌నాయక్**



కారేపల్లి, డిసెంబర్17 (జనంసాక్షి):
కారేపల్లి మండలంలో చెరువులు, కుంటల క్రింద రెండో పంటకు అనుమతులు లేవని నీటిపారుదల శాఖ డీఈ బానోత్ వెంకట్ నాయక్ అన్నారు. మంగళవారం కారేపల్లి తహసీల్ధార్ కార్యాలయంలో తహసీల్ధార్ సంపత్‌కుమార్ తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ అనుమతులు లేకుండా నీటి వాడకం చేస్తే చర్యలుతప్పవని హెచ్చరించారు. చెరువులలో నీళ్లు నిలువ తక్కువగా ఉందని వేసవీ వాడకం దృష్ట్యా రెండో పంటకుఅనుమతులుఇవ్వటం లేదన్నారు. చెరువులు, కుంటలలో అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపితే వాహనాలు సీజ్ చేసి వ్యక్తులపై కేసులు పెడతామని హెచ్చరించారు. డీఈ వెంట ఏఈ అప్పారావు, నాగయ్య, రాజీవ్‌గాంధీ తదితరులు ఉన్నారు.

## లగచర్ల రైతన్నలపై అక్రమ అరెస్టు, అణిచివేతలకు బీఆర్ఎస్ నిరసన

**అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం**

ములకలపల్లి, డిసెంబర్ 17 జనంసాక్షి:
బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చానాగేశ్వరరావుల ఆదేశాల మేరకు ములకలపల్లి మండలం జగన్నాధపురంలో తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలపై జరుగుతున్న అక్రమ అరెస్టులు, అణిచివేతలకు బీఆర్ఎస్ నాయకులు మంగళవారం నిరసన వ్యక్తం చేసి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు మాట్లాడుతూ లగచర్ల రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేయించడం, వారిని ఇబ్బందులకు గురిచేయడం సిగ్గుచేటన్నారు. వెంటనే వారిపై కేసులు ఎత్తివేసి జైల్లో ఉన్న రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు వాడే నాగరాజు, గడ్డం భవానీ, బైటి రాజేష్, బీఆర్ఎస్ నాయకులు శెనగపాటి సీతారాములు, సూరం పుల్లారావు, గడ్డం నతానియేల్, వెంకన్న, కర్నాటి రమేష్, పలగాని చెన్నకేశవులు, కందుకూరు. సత్యనారాయణ, ఆదిమూలం యాదగిరి, కుంజా వెంకటేష్, బర్జూరి కృష్ణ, బజ్జూరీరి నాగేశ్వరరావు, కుంజా సూర్యనారాయణ, కనకం సతీష్, కనకం రాములు, వాడే నాసరయ్య, వీరమల్ల వెంకన్న సవలం వీరభద్రం, కుంజా సుజాత, పద్దం వెంకటేష్ పాల్గొన్నారు.





# మండలంలో పర్యటించిన జెడ్పీ సిఇఓ నాగలక్ష్మి

**ఇందిరమ్మ ఇండ్ల సర్వే నెలాఖరు నాటికి పూర్తి చేయాలి**



పాల్వంచ, డిసెంబర్ 17 (జనంసాక్షి) :
జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారిని (జెడ్పీసిఇఓ) బి నాగలక్ష్మి మంగళవారం పాల్వంచ మండలంలో పర్యటించారు. ఈ నేపథ్యంలో మండలంలోని పునుకుల, కోడిపుంజుల వాగు, కిన్నెరసాని గ్రామ పంచాయతీలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను ఆమె పరిశీలించారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసిన వారి లిస్టు దగ్గర పెట్టుకుని ప్రతి ఇంటికి వెళ్లి పూర్తిస్థాయిలో సర్వే చేయాలని సూచించారు. ఇదే క్రమంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ఈనెల చివరిలోపు పూర్తి చేయాలని అన్నారు. అనంతరం నర్సరీలు పరిశీలించి ఆమె జిల్లా కలెక్టర్ సూచించిన ప్రకారం విత్తనాలు ఉండాలని, ఈత, తాటి మొక్కలను లోకల్ గా సేకరించి నాటాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బొగ్గ నారాయణ, ఎపిఓ పోరండ్ల రంగా, కార్యదర్శులు శ్రీనివాస్, బాబురావు, క్షేత్ర సహాయకులు సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి

ఎంపీడీవో సురేందర్‌ను ఆదేశించారు. కలెక్టర్ వెంట డీఆర్‌డీఏ ఏపీడీ నూరుద్దీన్, తహసీల్ధార్ సంపత్‌కుమార్, ఎంపీడీవో సురేందర్, ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్, ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు, సీసీలు భూక్యా చైతన్య, పగడాల పుష్ప, సొందు, మహిళ సమాఖ్య అధ్యక్షురాలు సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

**కోతుల బెడద కలెక్టర్‌కు పిర్యాదు**

కారేపల్లి మండలంలో కోతుల బెడద తీవ్రంగా ఉందని దీంతో పంటలను నష్టం చేస్తుండటం, గ్రామస్తులపై దాడులు చేస్తున్నాయని బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎస్కె.గౌసుద్దీన్ కలెక్టర్ వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ కోతులను హింసించటం చట్టరీత్య సరికాదని, దీనికి కోతుల నియంత్రణకు కృషి చేస్తానన్నారు.

## 8 కి.మి లు రహదారి పూర్తయితే ప్రయాణం సులువు



వెంట మణుగూరు వెళ్లాలంటే సులువుగా 48 కిలోమీటర్ల దూరంలో ప్రయాణం సాగించవచ్చు కానీ ఆళ్లపల్లి, సంపత్ నగర్, కొత్తగూడెం, పాల్వంచ మీదుగా సుమారు 100 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయాల్సి వస్తుందని పలువురు వాపోతున్నారు. అక్కడినుండి చదువుల కోసం పలు ప్రాంతాలకు వెళ్లడానికి సులువు ఉంటుందని చూట్టు తిరిగి ప్రయాణం చేయాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పలువురు అంటున్నారు. వర్షాకాలం సమయంలో గుంతలలో వరద నీరు చేరి ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి ప్రస్తుతం ఆటోలో మార్గం గుండా అత్యవసర సమయంలో ద్విచక్ర వాహనాలు తో ప్రయాణం కొనసాగిస్తున్నారు గుంతలు ఎక్కువగా ఉండడంతో ప్రమాదాలు జరుగుతాయని పలువురు అంటున్నారు .ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ రహదారి పూర్తయ్యేలా చూడాలని పలువురు మండల వాసులు కోరుతున్నారు.